


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 303 | కర్నూలు | బుధవారం డిసెంబర్ 03 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా

**ఆర్టీసీకి మరో వెయ్యి ఇవి బస్సులు**
**అందకు అనుగుణంగా ఛార్జింగ్ స్టేషన్లు**
**విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గేలా ఎంవోయూలు**
**గత ప్రభుత్వం తీరుతో 9వేల కోట్ల భారం**
**విద్యుత్ పొందుపుపై ప్రజల్లో అవగాహన**
**విద్యుత్ ఉత్పత్తి, పంపిణీపై సిఎం చంద్రబాబు సమీక్ష**



అమరావతి,డిసెంబర్ 2(శ్రీచక్ర) :ఆర్టీసీకి మరో వెయ్యి ఈవీ బస్సులు వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు ఏపీ ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సచివాలయంలో విద్యుదుత్పత్తి, పంపిణీలో వ్యయం తగ్గింపు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ట్రాన్స్‌మిషన్ నష్టాలను గణనీయంగా తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఎంవోయూలు కుదుర్చుకోవాలి. ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఎంవోయూలు చేసుకోవాలి. రాష్ట్రంలో పీఎం కుసుమ్ సహా రూఫ్‌టాప్ ప్రాజెక్టులు వేగంగా అమలు చేయాలి. ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులు 60 రోజుల్లో కార్యాచరణ ప్రారంభించేలా చూడాలన్నారు. ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది ప్రోత్సాహకాలు కొనసాగించాలి. థర్మల్ పవర్ స్టేషన్లలోని బూడిదను వివిధ అవసరాలకు వినియోగించాలి. ప్రభుత్వ భవనాలపై సౌర విద్యుత్ ప్రాజెక్టులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల్లోనూ విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఈవీ బస్సులు వస్తాయి. రాష్ట్రంలో 5వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశంచేశారు. సమీక్షలో విద్యుత్ వ్యవస్థపై గత ప్రభుత్వ విధానాలు ప్రస్తావనకు వచ్చాయి. అసమర్థ నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని గత పాలకులు అస్తవ్యస్థం చేశారని సీఎం చంద్రబాబు విమర్శించారు. పీపీఏ రద్దుతో రూ.9వేల కోట్ల భారాన్ని వైకాపా ప్రభుత్వం ప్రజలపై మోపిందన్నారు. విద్యుత్ వినియోగించ కుండానే ప్రజాధనాన్ని కంపెనీలకు చెల్లించిందని చెప్పారు. ప్రభుత్వ భవనాలపై విస్తృత స్థాయిలో సౌర విద్యుత్ ప్రాజెక్టులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. . ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల్లోనూ విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. గత అసమర్థ నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని అస్తవ్యస్థం చేశారు. పీపీఏ రద్దుతో రూ.9వేల కోట్ల భారాన్ని వైసీపీ ప్రభుత్వం ప్రజలపై మోపింది. విద్యుత్ వినియోగించకుండానే ప్రజా ధనాన్ని కంపెనీలకు చెల్లించిందని విమర్శించారు.

# ప్రధాని కార్యాలయం ఇక నుంచి సేవాతీర్థ్.. కేంద్రం కీలక నిర్ణయం

ప్రధాన మంత్రి కార్యాలయం పేరును కేంద్ర ప్రభుత్వం సేవాతీర్థ్‌గా మార్చింది. ఢిల్లీలోని ప్రధాన మంత్రి కార్యాలయం నూతన భవనానికి ఈ నామకరణం చేసింది. ప్రధాన మంత్రి కార్యాలయం పేరును సేవాతీర్థ్‌గా, రాజ్‌భవన్ పేరును లోక్‌భవన్ గా మారుస్తున్నట్లు కేంద్ర హోంశాఖ కార్యాలయం నవంబర్ 25న ఒక ప్రకటన జారీచేసింది.ఆ మేరకు ఇవాళ పీఎంఓకు సేవాతీర్థ్‌గా నామకరణం చేసినట్లు కేంద్రం తెలిపింది. అదేవిధంగా కేంద్రం నిర్ణయం మేరకు ఇప్పటికే పలు రాష్ట్రాలు తమ రాష్ట్రంలోని రాజ్‌భవన్‌కు లోక్‌భవన్‌గా పేరు మార్చాయి.



తెలంగాణ ప్రభుత్వం కూడా ఇవాళ రాజ్‌భవన్ పేరును లోక్‌భవన్‌గా మార్చనుంది. ఈ మేరకు ఓ ప్రకటన చేసే అవకాశం ఉంది.

# అమరావతికి రెండో విడత భూ సమీకరణ

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**



అమరావతి,డిసెంబర్ 2(శ్రీచక్ర) ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధిలో భాగంగా రెండో విడత భూసమీకరణకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవలి కేబినేట్‌లో ఈభూముల సేకరణకు ఆమోదించారు. ఏడు గ్రామాల్లో 16,666.57 ఎకరాల పట్టా, ఎసైన్డ్ భూమి సమీకరణ బాధ్యతను సీఆర్డీఏ కమిషనర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని వైకుంఠపురంలో 1,965 ఎకరాలు, పెద్దమద్దూరులో 1,018 ఎకరాల పట్టా, యండ్రాయి గ్రామ పరిధిలో 1,879 ఎకరాల పట్టా, 46 ఎకరాల అసైన్డ్ భూమి.. కర్లపూడి లేమ్లలెలో 2,603 ఎకరాల పట్టా భూమి, 51 ఎకరాల అసైన్డ్ భూమిని సమీకరించనున్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని హరిశ్చంద్రపురంలో 1,448.09 ఎకరాల పట్టా, 2.29 ఎకరాల అసైన్డ్, పెదపరిమిలో 5,886.18 ఎకరాల పట్టా మరో గ్రామం కలిపి మొత్తం 7 గ్రామాల్లో 16,562.52 ఎకరాల పట్టా భూములు, 104.01 ఎకరాల అసైన్డ్‌భూముల్ని సమీకరించాలని సీఆర్డీఏ కమిషనర్‌ను ఆదేశించింది. ఈ భూసమీకరణలో 3,828.30 ఎకరాల ప్రభుత్వ భూమి కూడా ఉంది.

# ఓటర్ల జాబితా సవరణపై చర్చకు అంగీకారం

**8న వందేమాతరం..9న ఎన్నికల సంస్కరణలపై చర్చ**
**స్పీకర్ సమక్షంలో అఖిలపక్ష భేటీలో విపక్షాల అంగీకారం**

న్యూఢిల్లీ,డిసెంబర్ 2(శ్రీచక్ర) : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై చర్చకు కేంద్రం అంగీకరించింది. అయితే ప్రత్యేకంగా 'సర్'పై కాకుండా ఎన్నికల సంస్కరణలు అనే విస్తృత అంశాన్ని సభ ముందు ఉంచనుంది. ఈ మేరకు స్పీకర్ ఓం బిర్లా మంగళవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో కేంద్రం, విపక్షాల మధ్య అవగాహన కుదిరింది. ఆ ప్రకారం డిసెంబర్ 8న వందేమాతరం పై, 9న ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో చర్చ జరుగనున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. 'లోక్‌సభ స్పీకర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నందున దానిపై డిసెంబర్ 8 తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి చర్చ జరపాలని సమావేశం నిర్ణయించింది. అలాగే డిసెంబర్ 9 తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి ఎన్నికల సంస్కరణలపై చర్చ మొదలవుతుంది' అని కిరణ్ రిజిజు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. కాగా, అఖిలపక్ష సమావేశానంతరం మీడియాతో కాంగ్రెస్ విప్ కె.సురేష్ మాట్లాడుతూ, ఎస్ఆర్ఐ అంశంపై చర్చించాలని విపక్షాలు కోరాయని, ఎస్ఐఆర్‌ను కూడా జతచేసి ఎన్నికల సంస్కరణలపై విస్తృత చర్చకు సమావేశం నిర్ణయించిందని తెలిపారు.

# అమిత్ షాతో లోకేశ్ తదితరుల భేటీ

**మెంథా తుఫాన్ నష్టంపై వివరణ**
**త్వరగా సాయం కోరిన లోకేశ్**
**ఏవియేషన్ సిటీపై జీఎంఆర్ అధికారులతో చర్చ**

న్యూఢిల్లీ,డిసెంబర్ 2(శ్రీచక్ర) : మొంథా తుఫాన్ ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర నష్టాన్నే మిగిల్చింది.. ఇప్పటికే ప్రాథమిక అంచనాలపై కేంద్రానికి నివేదిక చేరగా.. ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేష్, హోంమంత్రి అనిత.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో సమావేశమయ్యారు.



మొంథా తుపాను కారణంగా ఆంధప్రదేశ్‌లో భారీ నష్టం జరిగిందని వివరించారు. ఈ నేపథ్యంలో తుపాను నష్టాలపై మంత్రి నారా లోకేష్ పూర్తి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో మంత్రి లోకేష్, రాష్ట్ర హోంమంత్రి అనిత ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తుపాను ప్రభావం, పునరావాస చర్యలు, నష్టపరిహారం అవసరాలపై సమగ్ర వివరాలు లోకేష్ అందించారు. తుపాను వల్ల మొత్తం రూ.6,352 కోట్ల నష్టం జరిగినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నివేదికలో పేర్కొంది.మొంథా తుపాను మొత్తం 3,109 ప్రభావిత గ్రామాల్లో ప్రభావం చూపించింది.. తుపాను తీరం దాటి సమయం: అక్టోబర్ 28 రాత్రి, కాకినాడ సమీపంలో గాలి వేగం గంటకు 100 కి.మీ వేగంతో ఉంది. అయితే, పునరావాస చర్యల్లో 1.92 లక్షల మందిని 2,471 శిబిరాలకు తరలించాం. తుఫాను అనంతరం ప్రభావిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున వెంటనే రూ.3,000 చొప్పున తక్షణ ఆర్థిక సాయం పంపిణీ చేసింది. అదేవిధంగా, కూలిన చెట్ల తొలగింపు, విద్యుత్ పునరుద్ధరణ, తాగునీటి సరఫరా వంటి అత్యవసర చర్యలు చేపట్టినట్లు లోకేష్ వివరించారు. అత్యవసర అవసరాల నిమిత్తం రూ.60 కోట్లు ప్రభుత్వ ఖజానా నుంచి విడుదల చేసినట్లు తెలిపారు. ఇదిలావుంటే దిల్లీలో ఏపీ మంత్రి లోకేశ్ పర్యటన కొనసాగుతోంది. విమానాశ్రయాల రూపకల్పన, నిర్మాణం, నిర్వహణలో అంతర్జాతీయంగా పేరున్న జీఎంఆర్ సంస్థకు చెందిన సీనియర్ అధికారులతో మంత్రి లోకేశ్ మంగళవారం భేటీ అయ్యారు. ఏపీలోని విశాఖపట్నం వద్ద దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. ఎడ్యుసిటీని జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయనున్నారు. విశాఖ ప్రాంతంలో ఏవియేషన్ ఎడ్యుసిటీ అభివృద్ధి ద్వారా విమానయాన, అంతరిక్ష, రక్షణ రంగాల.. విద్య, శిక్షణకు హబ్‌గా మారుతుంది. ఇందుకోసం ప్రత్యేక నైపుణ్యం కలిగిన అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలను తీసుకురానున్నారు. ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు ఉత్తరాంధ్ర ప్రాంతానికి గేమ్ ఛేంజర్‌గా మారడంతో పాటు ఏపీ ఏవియేషన్ క్లస్టర్ అభివృద్ధిని వేగవంతం చేయనుంది. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# 50 రోజుల్లో 2వేల మంత్రాల పఠనం

**కాశీ కుర్రాడు వేదమూర్తికి మోడీ ప్రశంసలు**



న్యూఢిల్లీ,డిసెంబర్ 2(శ్రీచక్ర) : 19 ఏళ్ల పండితుడు వేదమూర్తి దేవావ్రత్ మహేశ్ రేఖీపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. దండక్రామ పారాయాణాన్ని పూర్తి చేసిన క్రమంలో ఆ కుర్రాడిని ప్రధాని మెచ్చుకున్నారు. శుక్ల యజుర్వేదంలోని మధ్యాంధినిలో ఉన్న సుమారు 2000 మంత్రాలను ఆ యువకుడు పారాయణం చేశారు. వరుసగా 50 రోజుల్లో ఆ మంత్రాలను అతను వల్లించాడు. ఇదో గొప్ప ఘనత అని ప్రధాని మోదీ తన ప్రశంసలో పేర్కొన్నారు. రాబోయే తరాలు ఈ అద్భుత ఘనతను గుర్తుంచుకుంటాయని అన్నారు. భారతీయ సంస్కృతి పట్ల ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఆ కుర్రాడు సాధించిన ఘనతను గర్విస్తారన్నారు. ఎటువంటి అవరోధాలు లేకుండా శుక్ల యుజుర్వేదంలోని 2 వేల మంత్రాలను ఆ యువకుడు పఠించి నట్లు చెప్పారు. కాశీ నియోజకవర్గానికి చెందిన ఆ కుర్రాడు ఆ పవిత్ర పట్టణంలో అసాధారణ ఫీట్‌ను సాధించడం పట్ల సంతోషంగా ఉందని ప్రధాని అన్నారు. తన ఎక్స్ అకౌంట్‌లో మోదీ మెసేజ్ చేశారు. ఆ కుర్రాడికి సపోర్టు ఇచ్చిన కుటుంబసభ్యులకు, పండితులుకు, సంస్థలకు ప్రధాని థ్యాంక్స్ తెలిపారు. మరో వైపు హర్యానాలోని జాజర్‌లో ఉన్న సిద్ధ బాబా పాల్‌నాథ్ ఆశ్రమాన్ని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సందర్శించారు. ప్రాణ ప్రతిష్ట, ఆత్మ భండార కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. సనాతన సంస్కృతి, మానవ పరిణామ క్రమంలో దాని ప్రభావాన్ని ఆయన తన ప్రసంగంలో తెలిపారు.

# పార్లమెంట్లో 'సంచార్ సాథీ' రగడ..




ఢిల్లీ, నవంబర్ 2(శ్రీచక్ర) : 'సంచార్ సాథీ' అంశం హస్తినతోపాటు దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అయింది. దేశంలో విక్రయించే అన్ని కొత్త స్మార్ట్‌ఫోన్లలో సంచార్ సాథీ యాప్‌ను ప్రీ-ఇన్‌స్టాల్ (డిఫాల్ట్‌గా) చేయాలంటూ కేంద్రం ఇచ్చిన ఆదేశాలపై విపక్షాలు మండిపడుతున్నాయి.పార్లమెంట్‌లో ఇవాళ ఈ అంశంపై తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. ప్రధానంగా కాంగ్రెస్,

**దేశ ప్రజల గోప్యతపై దాడి అంటూ విపక్షాల నిరసన**

శివసేన, ఐఐ, ఎఓఅ దీన్ని తీవ్రంగా విమర్శిస్తూ ఇది.. ప్రజల ప్రైవసీ ఉల్లంఘనే అంటూ సభా కార్యక్రమాలకు అడ్డుతగిలాయి. దీంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. విపక్ష కాంగ్రెస్ దీని మీద వాయిదా తీర్మానం దాఖలు చేసి సంచార్ సాథీపై విస్తృత చర్చ కావాలని డిమాండ్ చేసింది.సంచార్ సాథీ యాప్.. ఫోన్ యూజర్ల కదలికల్ని, మెసేజెస్, కాల్స్ మానిటర్ చేస్తుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ దీనిని ఇదొక డిస్టోపియన్ టూల్ అని.. ఇది ప్రతి భారతీయుడిని మానిటర్ చేయడమే కాకుండా.. వారి ఆర్థిక హక్కులపై దాడిగా అభివర్ణించారు. దీని అమలు రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు.లోక్‌సభలో కాంగ్రెస్ ఒఖ రేణుక చౌదరి దీనిపై వాయిదా తీర్మానం దాఖలు చేశారు. శివసేన ఐఐ ఒఖ ప్రియాంక చతుర్వేది మాట్లాడుతూ ఇది ఒక దారుణమైన పరిణామమని.. ఇది భవిష్యత్‌లో నియంతృత్వానికి దారితీస్తుందన్నారు. ప్రజల గోప్యతను హరిస్తుందన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాగరిక ఘోష్ కూడా దీనిని తీవ్రంగా తప్పుబట్టారు. ఇది ప్రభుత్వంపై నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తుందని విమర్శించారు.విపక్షాల ఆందోళన నేపథ్యంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరన్ రిజిజు.. సంచార్ సాథీ యాప్ పై వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు.

# సంపాదకీయం

## సర్.. బేజార్...

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న విధానాలపై తీవ్ర అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయి. ఈమేరకు దాఖలైన పిటిషన్లపై రెండు రోజులపాటు సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ నిర్వహించి తదుపరి విచారణ డిసెంబర్ 2కు వాయిదా వేసింది. బీహార్ రాష్ట్రంలో ఈ ప్రక్రియ పూర్తయిన తరువాత ఇప్పుడు 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సవరణ నిర్వహిస్తున్నారు. ఎన్నికల నిర్వహణ పేరుతో చట్టసభల విధులను ఎన్నికల కమిషన్ తనకు తాను చేపట్టినట్టుగా ఈ కసరత్తు సాగుతోందని, రాజ్యాంగ పరిమితులను దాటి నిర్హేతుకమైన నిబంధనలతో పౌరులపై తీవ్ర భారాన్ని ఎన్నికల కమిషన్ మోపుతోందన్న అభ్యంతరాలు తలెత్తుతున్నాయి. ఓటర్ల అర్హతను నిర్ణయించడానికి 11 పత్రాలు సమర్పించాలని ఎన్నికల కమిషన్ నిబంధన విధించింది. ఏ చట్ట ప్రకారం ఆ నిబంధన విధించారని పిటిషనర్లు నిలదీస్తున్నారు. అటువంటి చట్టాన్ని పార్లమెంట్, లేదా అసెంబ్లీలు మాత్రమే చేయాలని, వాటికి అతీతంగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోందని విమర్శిస్తున్నారు. ఈ ప్రక్రియ ఫోటో ధ్రువీకరణ కోసం కాకుండా పౌరసత్వ తనిఖీ కోసం చేపట్టినట్టు కనిపిస్తోందని ఆక్షేపిస్తున్నారు. బూత్‌స్థాయి అధికారులుగా ఉపాధ్యాయులను నియమిస్తున్నారు. వారి ద్వారానే పౌరసత్వాన్ని నిర్ధారించడం, ఆ తరువాత ఓటరుగా చేర్చాలో లేదో నిర్ణయించడం జరుగుతోంది. ఈ విధంగా పౌరసత్వాన్ని నిర్ధారించే హక్కు, లేదా రాజ్యాంగపరమైన విధి బూత్‌లెవెల్ ఆఫీసర్లుకు కట్టబెట్టడం తీవ్ర చర్చనీయాంశంగా సాగుతోంది. మరోవైపు గత ఓటర్ల జాబితాలతో ఇప్పటి నమోదు ఫారాలను పోల్చిచూస్తున్నారు. అప్పటి జాబితాల్లో ఓటరు ఏవైనా పొరపాట్లు చేస్తే ఆ కారణాలతో అతని సంతానానికి ఇప్పుడు ఓటు తిరస్కరించడం ఏమిటని పిటిషనర్లు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు పౌరసత్వానికి ఆధార్‌కార్డు మాత్రమే ప్రామాణికం కాదని సుప్రీం కోర్టు స్పష్టం చేయడం కూడా సమస్యగా మారింది. చొరబాటుదారులు కానీ, ఇక్కడ పనిచేస్తున్న విదేశీయులు కానీ రేషన్ కోసం ఆధార్ కార్డు సంపాదిస్తే వారు మన పౌరులేనని ధ్రువీకరించాలా అని సుప్రీం కోర్టు ప్రశ్నించడం సమంజమే.కానీ చాలా ప్రాంతాల్లో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆధార్ కార్డు ఒక్కటే ప్రామాణికంగా ఓటర్లు భావిస్తుంటారు. వారు తమ పౌరసత్వాన్ని నిరూపించుకునే మరే అధికారిక పత్రాలు వారి వద్ద ఉండవు. చాలామంది నిరక్షరాస్యులు కావడంతో ఈ నిబంధనలు వారికి తెలియడం లేదు. ఇవన్నీ క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాల తయారీకి ప్రతిబంధకాలవుతున్నాయి. ఓటరు నమోదు ఫారం 6 లో పేర్కొన్న వివరాలు సరైనవో, కావో నిర్ధారించుకునే అధికారం ఇసికి ఉందని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. కానీ ఆ నిర్ధారణే సరిగ్గా జరగడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. బ్లాక్ లెవెల్ ఆఫీసర్లు (బిఎల్‌ఒ) అందజేసిన ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లు నింపిన తరువాత ఆ వివరాలను 2002 2005 ఓటర్ల జాబితాలతో పోల్చిచూడడంలోనే చిక్కులు ఏర్పడుతున్నాయి. బీహార్ డేటా అక్కడి ఎన్నికల ఫలితాలను నాటకీయంగా మార్చలేకపోయినప్పటికీ ఓటర్ల లింగ నిష్పత్తిలో గణనీయమైన తగ్గుదల చూపింది. నిజమైన ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాల కోసం పెనుగులాడుతూనే ఉన్నారు. ఓటర్ల వివరాల నమోదుకు డాక్యుమెంటేషన్ ఈ 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో వచ్చే నెలలోగా పూర్తి చేయవలసి ఉంది. బిఎల్‌ఒలు ఇంటింటికీ వెళ్లి పరిశీలించాలన్న నిబంధన కాగితాలపైనే కనిపిస్తోంది. ఓటర్లు స్థానికంగా నివాసం ఉంటున్నట్టు ఇప్పుడు నిరూపించుకోవలసి వస్తోంది. గతంలో ఓటు వేసినా, అప్పటి ఓటర్ల జాబితాలో తన పేరు ఉన్నా సరే ఇప్పుడు పాత రికార్డులతో పనిలేకుండా తాను స్థానికుడిననే చట్టబద్ధతగా నిర్ధారించుకోడానికి రుజువు చూపించక తప్పడం లేదు. ఎన్నికల కమిషన్ చేయవలసిన ఈ బాధ్యతలన్నీ పౌరులపైనే నెట్టేయడం విమర్శలకు దారి తీస్తోంది. ఈ పరిస్థితి వల్ల చివరకు ఓటరు ప్రధాన హక్కులను తొలగించడమే అవుతుంది. ముఖ్యంగా వివాహితులైన మహిళలకు, వలసదారులకు ఇది అగ్నిపరీక్షే. స్థానిక నివాసిని గుర్తించడంలో కఠినంగా నిబంధనలు అమలు చేయాల్సిందేనని కోర్టు కూడా స్పష్టం చేయడంతో గుర్తింపు సమస్య జటిలంగా మారింది. దీన్ని గమనించి నిజమైన ఓటర్లను రక్షించే బాధ్యత పార్టీల ప్రతినిధులపైన, అధికారిక వాలంటీర్లపైన ఉందని కోర్టు సూచించింది. సవరించిన జాబితాల్లో తప్పులు సవరించారా లేక అలాగే కొనసాగుతున్నాయా అన్నది కోర్టు వరకు రావడం లేదు. అలాగే ఎన్నికల కమిషన్ కూడా పట్టించుకోవడం లేదు. ఎన్నికల కమిషన్ సహనంతో ఇంటింటికీ వెళ్లి పరిశీలించే పకడ్బందీ విధానం అనుసరిస్తే కానీ పొరపాట్లు తొలగిపోవు. అలా చేస్తేనే సార్వత్రిక వయోజన ఓటు హక్కును కాపాడగలుగుతారు. అంతేకాకుండా సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నకిలీ ఓటర్లను కూడా గుర్తించవచ్చు. ఈ విధంగా ఓటర్ల ప్రాథమిక హక్కును కాపాడడానికి బదులు ఓటర్ల జాబితాలను శుద్ధి చేయడమే ప్రధాన బాధ్యతగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోంది. 'సర్' ప్రక్రియ విస్తరిస్తున్న కొద్దీ విధానపరమైన పర్యవేక్షణకు మించి గత కొన్నేళ్లుగా తాము ఓటర్ల జాబితాల్లోనే ఉన్నామని ఓటర్లే స్వయంగా నిరూపించుకోవాలన్న నిబంధన అనుసరించకుండా ఎన్నికల కమిషనే ఆ బాధ్యతను మళ్లీ తీసుకునేలా సుప్రీం కోర్టు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ పని ఒత్తిడికి తట్టుకోలేక ఉత్తరాదిన పులువులు బూత్ లెవల్ ఆఫీసర్లు ఆత్మహత్య చేసుకుంటున్నారు.

# సెల్‌ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరం

డ్రైవింగ్ లో ఫోన్ వాడితే... ఒక క్షణంలో జీవితం చీకటిలోకి జారిపోతుంది
సెల్ ఫోన్ వాడడం వల్ల మీకే కాదు - ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు
జనవరి నుండి నవంబర్ 30 వరకు 925 సెల్ ఫోన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేశాం... జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్







కర్నూలు, డిసెంబర్:02 (శ్రీచక్ర): సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం తెలిపారు. ద్విచక్రవాహనదారులు తప్పకుండా హెల్మెట్లు ధరించాలని సూచించారు. సెల్‌ఫోన్లు మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, వాహనాలు వేగంగా నడిపి ప్రమాదాలకు గురికావద్దని కోరారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని, లేని పక్షంలో అమాయక ప్రజలు రోడ్డు ప్రమాదాలకు బలికావాల్సి వస్తుందన్నారు. రహదారి నిబంధనలు ఉల్లఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రతి రైడర్ బాధ్యతగా ఉండాలన్నారు. ఫోన్ మాట్లాడే ముందు ఆలోచించాలన్నారు. అత్యవసరమైతే వాహనం ప్రక్కకు ఆపి మాట్లాడం చేయాలన్నారు. డ్రైవింగ్ చేస్తూ ఫోన్ మాట్లాడవద్దని గమ్యానికి సురక్షితంగా చేరాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సంవత్సరం 2025 జనవరి నుండి నవంబర్ 30 వరకు సెల్ ఫోన్ డ్రైవింగ్ కేసులు 925 నమోదు చేశామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.

# బూత్ స్థాయిలో ఖచ్చితమైన ఎస్ఐఆర్

త్వరితగతిన ఓటర్ల మ్యాపింగ్ పూర్తి చేయాలి
ఎన్నికల ప్రక్రియలో బీఎల్‌వోల పాత్ర కీలకం
కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ పి.విశ్వనాథ్





కర్నూలు, డిసెంబర్:02 (శ్రీచక్ర): కర్నూలు నియోజకవర్గంలో ఎస్ఐఆర్‌ను బూత్ స్థాయిలో ఖచ్చితంగా, ఎలాంటి తప్పుల్లేకుండా పూర్తి చేయాలని రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ సూచించారు. ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో అసిస్టెంట్ ఆర్వోలతో కలిసి బూత్ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ మ్యాపింగ్‌ను బూత్ స్థాయిలో అత్యంత జాగ్రత్తగా పూర్తి చేయాలని బీఎల్‌వోలకు సూచించారు. ప్రతి ఓటర్ వివరాలు, చిరునామా ధృవీకరణ, కుటుంబ సభ్యుల సమాచారం (ఖతీనీణవనిఎ) అన్నీ బూత్ యాప్‌లో తప్పనిసరిగా, ఖచ్చితంగా నమోదు కావాలని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్‌లో నిర్లక్ష్యం జరిగితే ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 2,74,743 మంది ఓటర్లలో 29,946 మంది మాత్రమే బిఎల్‌వోలు మ్యాపింగ్ చేశారని, 7,716 మంది ప్రోజనీ నమోదు చేసినట్లు ఆర్వో వివరించారు. మొత్తం మ్యాపింగ్ శాతం 13.76% మాత్రమే ఉండటంతో దీన్ని అత్యవసరంగా పెంచి ప్రతీ బూత్‌లో 100% మ్యాపింగ్ సాధించాలని సూచించారు. ఎస్ఐఆర్ ఖచ్చితత్వం ఎన్నికల పారదర్శకతకు పునాదిగా పనిచేస్తుందని ఆర్వో పేర్కొన్నారు. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంకు అదనంగా ముగ్గురు అదనపు ఏఈఆర్వోలను జిల్లా కలెక్టర్ నియమించారని, ఆర్.జి.వి.కృష్ణ (అదనపు కమిషనర్), కె.వి.సతీష్ కుమార్ రెడ్డి (డిప్యూటీ కమిషనర్), పి.వి.శేష సాయి (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) ముగ్గురు అదనపు ఏఈఆర్వోలు బీఎల్‌వో సూపర్వైజర్లు, బీఎల్‌వోలు నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ పనితీరును రోజువారీగా టీసీ లేదా ప్రత్యేక సమావేశాల ద్వారా సమీక్షించాలని సూచించారు. ప్రతి అదనపు ఏఈఆర్‌వోకి కేటాయించిన బీఎల్‌వోలపై రోజువారీ పర్యవేక్షణ చేయాలని, ప్రతి బీఎల్‌వో సూపర్వైజర్ తన పరిధిలోని బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి నిజంగా ఎస్ఐఆర్ మ్యాపింగ్ చేస్తున్నారు కాదా అన్నది నేరుగా పరిశీలించాలని ఆర్వో ఆదేశించారు. ప్రతి బీఎల్‌వో రోజుకు సందర్శించే ఇళ్ల సంఖ్య, మ్యాపింగ్ పురోగతి, కుటుంబ వివరాలు (ఖతీనీణవనిఎ) పూర్తి చేశారా అన్న సమాచారం రోజూ గూగుల్ స్ప్రెడ్‌షీట్‌లో నమోదు చేయాలని సూచించారు. కొత్తగా నియమితులైన బీఎల్‌వోలు తక్షణమే ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. ఓటర్ల మార్పులు, చేర్పులు, వయస్సు ధృవీకరణ, చిరునామా నిర్ధారణ వంటి అంశాలను ప్రతీ బూత్ స్థాయిలో పూర్తిస్థాయిలో అమలు చేసి కర్నూలును రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా నిలపాలని ఆర్వో సూచించారు. సమావేశంలో తహసిల్దార్ రవికుమార్, అదనపు ఏఈఆర్వోలు ఆర్.జి.వి.కృష్ణ, కె.వి.సతీష్ కుమార్ రెడ్డి, పి.వి.శేష సాయి, ఉప తహసిల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, బీఎల్‌వో సూపర్వైజర్లు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

# ఉలింద కొండ పోలీసు స్టేషన్ ను వార్షిక తనిఖీ చేసిన కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు, డిసెంబర్:02 (శ్రీచక్ర) : ఉలింద కొండ పోలీసు స్టేషన్ ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం వార్షిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి ఆరా తీశారు.డ్రంకెన్ డ్రైవ్, ఒపెన్ డ్రింకింగ్ పై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలన్నారు. కేసులు నమోదుచేసి శిక్షలు పడేవిధంగా చేయాలన్నారు. ప్రాపర్టీ కేసులను చేధించి రికవరీలు చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ చేయాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సైబర్ నేరాలపై, మహిళల చట్టాల పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా ఎస్పీతో పాటు కర్నూల్ డీఎస్పీ జె. బాబు ప్రసాద్, కర్నూలు రూరల్ సీఐ చంద్రబాబు నాయుడు, డి సి ఆర్ బి సి ఐ గుణశేఖర్ బాబు, ఉలింద కొండ ఎస్సై ధనుంజయ ఉన్నారు.



# ఏపీ రాష్ట్ర జనసేన పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసి జనసేన పార్టీ ఇన్చార్జి బి .లక్ష్మన్న



మంత్రాలయం , డిసెంబర్ 2, (శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనసేన పార్టీ క్రమ శిక్షణ కమిటీ , రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ ను రాష్ట్ర ఐక్య వాల్మీకి పోరాట కమిటీ అధ్యక్షులు , మంత్రాలయం జనసేన పార్టీ ఇన్చార్జి బి. లక్ష్మన్న మంగళ వారం మర్యాదపూర్వకంగా కలిశారు.ముందుగా ఆయన కుశాలువ కప్పి , రాఘవేంద్రస్వామి విగ్రహం , పరిమళ ప్రసాదం ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రాలయం నియోజకవర్గం సమస్యలు పై చర్చించారు.

# పాఠశాలకు కాంపౌండ్ , కొత్త బోరు మంజూరు చేయండి



మంత్రాలయం , డిసెంబర్ 2 (శ్రీచక్ర) : మంత్రాలయం మండల పరిధిలోని సూగురు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కాంపౌండ్ వాల్ , కొత్త బోరు మంజూరు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లచ్చప్ప మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డిని మంగళవారం మాధవరం గ్రామంలోని తేదేపా పార్టీ కార్యాలయంలో కోరారు. పాఠశాలలో ఉన్న పాత బోర్ మట్టి పడి చెడిపోయిందని , కొత్త స్కూల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని , అందువల్ల నీటి కొరత ఏర్పడుతుండడంతో కొత్త బోరు మంజూరు చేయాలన్నారు. దీనికి స్పందించిన టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి తక్షణమే ఎంపీడీవో నూర్జహాన్ కు ఫోన్ లో మాట్లాడి సూగురు పాఠశాల కు కొత్త బోరు చేయించలన్నారు. అనంతరం టీడీపీ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి కి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భాస్కర్ రెడ్డి , గోపాల్ తదితరులు ఉన్నారు.

# మద్యం తాగి వాహనం నడిపిన ట్రావెల్స్ బస్సు డ్రైవర్లకు ఇద్దరికీ 15 రోజుల పాటు జైలు శిక్ష



కర్నూలు, డిసెంబర్:02 (శ్రీచక్ర) రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూల్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. 120 మంది ప్రయాణికులతో బళ్లారి నుండి హైదరాబాద్ వెళ్తున్న ఐవిఆర్ ట్రావెల్స్ మరియు గీతా ట్రావెల్స్ ప్రైవేట్ బస్సులను సోమవారం రాత్రి ఆదోని పిసిఆర్ సర్కిల్ దగ్గర ఆదోని రెండో పట్టణ సీఐ రాజశేఖర్ రెడ్డి, పోలీసు సిబ్బందితో కలిసి డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.ఇద్దరు బస్సు డ్రైవర్లు , ఒక ద్విచక్ర వాహనదారుడు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డారు. ట్రావెల్స్ బస్ డ్రైవర్లకు ఆదోని జె ఎఫ్ సి ఎం కోర్టు వారు 15 రోజుల పాటు జైలు శిక్ష విధించారు. ఒక ద్విచక్ర వాహనదారుడుకి ఆదోని జె ఎఫ్ సి ఎం కోర్టు 3 రోజుల పాటు జైలు శిక్ష విధించారు

# దాడి కేసులో ముద్దాయికి జైలు శిక్ష

కర్నూలు, డిసెంబర్:02 (శ్రీచక్ర) : కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కోర్టులో విచారణలో ఉన్న కేసులు త్వరితగతిన విచారణ పూర్తి చేసి నేరస్తులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకొనుటకు గాను కర్నూలు డిఎస్పి బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు 3 టౌన్ పోలీస్ స్టేషన్లో ఉప్పరి లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పిడతల వెంకటస్వామి మరియు పిడతల లక్ష్మీదేవిలపై కర్నూలు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కోర్టులో విచారణ జరిగి నేరం రుజువు కాబడినందున జడ్జి అనిల్ కుమార్ ముద్దాయిలకు ఒక సంవత్సరం జైలు శిక్ష విధించినట్లు కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలియజేశారు. ఈ కేసులో శిక్ష పడటానికి ఏపీపీ గోపాలకృష్ణ సమర్ధవంతంగా వాదనలు వినిపించి సాక్షాలను నిరూపించడంలో కీలకపాత్ర పోషించారు. ఈ కేసులో విచారణ త్వరగా జరగడానికి సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టిన కానిస్టేబుల్స్ తిక్కస్వామి మరియు జాన్సన్ లను కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు.



## లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్‌కు అంతర్జాతీయ స్థాయి డాక్టర్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డు



కర్నూలు, డిశంబర్ 2 (శ్రీచక్ర): నైజీరియా దేశానికి చెందిన డైనమిక్ పీస్ రెస్క్యూ మిషన్ ఇంటర్నేషనల్ పీస్ కీపింగ్ అండ్ పీస్ బిల్డింగ్ అకాడమీ, ఎన్జిఐపిఎఫ్ లు సంయుక్తంగా వరల్డ్ పీస్ డిప్లమోటిక్ అంబాసిడర్ డిపిఆర్ఎంఐ అంతర్జాతీయ సంస్థ గ్లోబల్ కమాండెంట్ జనరల్ ప్రొఫెసర్ డాక్టర్ అంబాసిడర్ జనరల్ అడ్మిరల్ ఎబోరియా ఉసిహోలో చార్లెస్, ఎన్.జి.ఐ.పి.ఎఫ్ సీఈవో డాక్టర్ నీరజ్ ల చేతుల మీదుగా నేడు అంతర్జాలంలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో డైనమిక్ పీస్ రెస్క్యూమిషన్ ఇంటర్నేషనల్ వోకేషనల్ ట్రైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్, నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు లయన్‌డాక్టర్‌రాయపాటిశ్రీనివాస్‌కుగతం35 సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక కార్యక్రమాల కు గుర్తింపుగా అందజేశారు.

## రహదారి విస్తరణల్లో బాధితులకు పూర్తి న్యాయం

**ఆర్డీపి-2, ఎన్‌హెచ్-340 రహదారుల విస్తరణపై సమీక్ష**
**పత్రాలు సమర్పించేవారికి త్వరితగతిన పరిహారం**
**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**



కర్నూలు, డిసెంబర్ 02 (శ్రీచక్ర): నగరంలో కొనసాగుతున్న రహదారి విస్తరణ పనుల్లో భూమి, భవనాలు కోల్పోయే బాధితులందరికీ పూర్తి స్థాయి న్యాయం చేస్తామని కమిషనర్ తెలిపారు. నగరపాలక కార్యాలయంలో కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు (ఆర్డీపి-2), చెక్‌పోస్ట్ నుండి ఎస్ఎస్ గార్డెన్స్ వరకు రహదారి విస్తరణ పురోగతిపై పట్టణ ప్రణాళికఅధికారులతోకమిషనర్‌సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రహదారుల విస్తరణ పనులను వేగవంతం చేయడానికి అవసరమైన ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. బాధితులకు ట్రాఫిక్ నియంత్రణకు రహదారుల విస్తరణ ఆవశ్యకతను వివరించి, యాజమాన్య పత్రాలను తీసుకోవాలని ఆదేశించారు. కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణలో ప్రభావితమవుతున్న 82 ఆస్తుల యజమానులతో మాట్లాడి, వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఎన్‌హెచ్-340సి రహదారి విస్తరణకు సంబంధించిన 201 ప్రభావిత ఆస్తుల యజమాను లతో ఇరువైపులా సమగ్రంగా మాట్లాడి, వారి సందేహాలను నివృత్తి చేయాలని, ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచిం చారు. నగరాభివృద్ధికి ప్రజల సహకారం కీలకం కాబట్టి, స్వచ్ఛంద సహకారంఅందిస్తే అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని కమిషనర్ పేర్కొన్నారు. సమీక్షలో ఇంచార్జీ సిటి ప్లానర్ బి.వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ ఇంస్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## రామాయణం ప్రతి ఇంటినీ ప్రభావితం చేస్తుంది

**నాగలూటిలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు**
**డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తి.తి.దే.**



మిడుతూరు, డిశంబర్ 2 (శ్రీచక్ర): శ్రీమద్రామాయణం భారతీయుల నందరినీ ఏదో ఒకవిధంగా ప్రభావితం చేస్తుందని, రామాయణం లేని భారతీయ సమాజాన్ని ఊహించుకోలేమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి అన్నారు. మిడుతూరు మండలం, నాగలూటి గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలను వారు ప్రారంబించారు. స్థానిక భజన మండలిచే భజనలు, తదనంతరం గరుడాద్రి వనజ కుమారి శ్రీమద్రామాయణంలో ప్రభావిత స్త్రీ పాత్రల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ సర్వేశ్వర రెడ్డి, గ్రామ సర్పంచ్ ఉషారాణి, చిన్న పుల్లారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ తులసిరెడ్డి, నాగిరెడ్డి, బి. ఎల్లారెడ్డి, టి. వెంకట రమణారెడ్డి, టి. వెంకటరెడ్డి, బి. రమణారెడ్డి, నీలకంఠేశ్వరప్ప, రాంభూపాల్ రెడ్డి, చిన్న ఎల్లారెడ్డి, కట్ట నాగిరెడ్డి, ఎ.శివశంకర్ రెడ్డితోపాటు భజనమండలి సభ్యులు పాల్గొన్నారు.



# 10 వ తరగతి విద్యార్థుల డ్రాప్ అవుట్ శాతం జీరో ఉండాలి

**10 వ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**







కర్నూలు, డిసెంబర్ 02 (శ్రీచక్ర): జిల్లాలో 10వ తరగతి విద్యార్థుల డ్రాప్ అవుట్‌శాతం జీరో ఉండాలని అదే విధంగా 10వ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి ఉపాధ్యాయులను ఆదేశించారు.. మంగళవారం చిప్పగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలిస్తూ 10 వ తరగతి లో డ్రాప్ ఔట్ అయిన విద్యార్థులు ఎంత మంది ఉన్నారనే విషయాన్ని కలెక్టర్ హెడ్ మాస్టర్ ను ఆరా తీశారు?? 10 వ తరగతి లో డ్రాప్ ఔట్ అయిన విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడి వారిని ఒప్పించి మరల డ్రాప్ ఔట్ అయిన విద్యార్థులను తిరిగి పాఠశాలకు పిలిపించి 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలకు దరఖాస్తు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ ను ఆదేశించారు... ఒకవేళ వారి తల్లితండ్రులు ఏమైనా పనుల మీద ఇతర ఊర్లకు వెళ్తే వారి పిల్లలను సీజనల్ వసతి గృహాల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. ఎట్టి పరిస్థితుల్లోనూ 10 వ తరగతి విద్యార్థుల డ్రాప్ అవుట్ శాతం జీరో ఉండాలన్నారు. 10 వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ నేరుగా మాట్లాడుతూ జీవితంలో ఒక లక్ష్యం పెట్టుకోవాలని టీవీ లు చూడటానికి, ఫోన్ లు వాడటానికి ఎక్కువ సమయం కేటాయించకుండా, ఈ దశలో చదువుకు ఎక్కువ సమయం కేటాయించి బాగా శ్రద్ధగా కష్టపడి చదువుకొని జీవితంలో స్థిరపడి అమ్మ, నాన్న లను బాగా చూసుకోవాలని తెలిపారు... ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు బాగానే అర్థం అవుతున్నాయా?? సబ్జెక్ట్ పరంగా ఏమైనా సందేహాలు ఉంటే ఓపికతో వివరిస్తున్నారా ?? ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.. బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయనే దానిమీద ఉపాధ్యాయులు అవగాహన కల్పిస్తున్నారా అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు... బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల వచ్చే సమస్యల గురించి కలెక్టర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. 10 వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు గాను జిల్లాలో డిసెంబర్ 6 నుంచి 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రారంభమవుతుందన్నారు. ప్రతి సబ్జెక్ట్ టీచర్ ఉదయం సమయంలో వారు సాయంత్రం నిర్వహించే పరీక్షకి సంబంధించిన ప్రశ్నల గురించి విద్యార్థులతో రివిజన్ చేయించి సాయంత్రం పరీక్ష నిర్వహించాలన్నారు.. సంబంధిత వివరాలు జిల్లా కేంద్రం పోర్టల్‌లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలన్నారు.. ప్రాథమిక స్థాయి నుంచే ఎఫ్.ఎల్.ఎన్ (ఈనీబీనిటజీబితినీనిజీశ్రీ ఒతిబివతీజీఇఎ ఓ ఔబీఎవతీజీఇఎ) పై పాఠశాలలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు... మధ్యాహ్న భోజన వంట నాణ్యతను కలెక్టర్ పరిశీలిస్తూ వంటగదిని పరిశుభ్రంగా ఉంచాలని, భోజన రుచిని మరింత మెరుగుపరచాలని కలెక్టర్ వంట సిబ్బందిని ఆదేశించారు. చిప్పగిరి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువును మానేసిన తేజకుమార్, రోహిణి విద్యార్థులతో కలెక్టర్ ఫోన్ కాల్ ద్వారా నేరుగా మాట్లాడారు. పాఠశాలకు రావడానికి ఏమి సమస్య ఉంది, చదువుకుంటూనే జీవితం మారుతుందని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశాలు ఉంటాయని తిరిగి పాఠశాలకు రావాలని కోరారు. కాంపౌండ్ వాల్, త్రాగు నీరు, టాయిలెట్ సమస్యలు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా?? సంబంధిత సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలకు నీటి సమస్య లేకుండా వారం రోజుల్లో అదనంగా ట్యాప్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ / మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ రంగనాథ్ బాబు, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ , ఎంఈఓ సావిత్రి, చిప్పగిరి ఇంచార్జి తహసిల్దార్ ఎజాజ్ అహ్మద్, ఎంపిడిఓ అల్లబకాష్, హెడ్ మాస్టర్ లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# గర్భవతులను గుర్తించడంలో నిర్లక్ష్యం ఉండకూడదు

**ప్రసూతి మరణాలు, శిశు మరణాలు తగ్గించడానికి గర్భిణుల ముందస్తు గుర్తింపు కీలకం:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**





కర్నూలు, డిసెంబర్ 02 (శ్రీచక్ర): ప్రసూతి మరణాలు, శిశు మరణాలు తగ్గించడానికి గర్భిణుల ముందస్తు గుర్తింపు కీలకమని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. మంగళవారం చిప్పగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి వార్డు లను, మందుల గడువు తేదీని పరిశీలించారు..ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా ఓపీ రిజిస్టర్ ను పరిశీలిస్తూ ఎటువంటి కేసుల మీద ఇక్కడ ఎక్కువగా ప్రజలు వస్తుంటారనే విషయాన్ని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రజలు నమ్మకంగా వచ్చే ప్రదేశాలని రోగుల పట్ల సిబ్బంది మరింత శ్రద్ధ చూపి వైద్య సేవలు అందించాలన్నారు.. వైద్య సిబ్బంది అందరూ సమయానికి విధుల్లో ఉండాలని, విధుల పట్ల నిర్లక్ష్యం ఉండకూడదన్నారు..ప్రెగ్నెంట్ రిజిస్టర్ ను పరిశీలిస్తూ ఇక్కడ ఎన్ని డెలివరీలు అయ్యాయి అని అడిగి తెలుసుకున్నారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసులు ఎక్కువగా ఎలాంటి కేసులు నమోదు అవుతాయనే విషయాన్ని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ని అడిగి తెలుసుకున్నారు.. ఆరోగ్య కేంద్రంలోని ప్రతి విభాగాన్ని కలెక్టర్ సందర్శిస్తూ రోగులకు అందిస్తున్న సేవలపై సిబ్బందితో వివరాలు తెలుసుకున్నారు... ఫార్మసీ ను పరిశీలిస్తూ త్వరలో గడువు ముగియనున్న మందులు ఏవి ఉన్నాయని కలెక్టర్ వెరిఫై చేశారు.. మందుల కొరత చోటు చేసుకోకుండా ముందుగానే స్టాక్‌ను అంచనా వేసి అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు.. ప్రసూతి వార్డులో డెలివరీ అయిన అఖిల అనే బాలింతతో కలెక్టర్ మాట్లాడుతూ డెలివరీ ఎప్పుడు అయ్యారు?? వైద్యులు సర్వీస్ బాగా ఇచ్చారా?? ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ఆశా వర్కర్లతో మాట్లాడుతూ గర్భవతులను 3 నెలల తర్వాత రిజిస్టర్ లో నమోదు చేయకుండా, ముందుగానే గుర్తించి వెంటనే నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. అదే విధంగా వారి ఆరోగ్య పరిస్థితిని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలన్నారు. అధిక ప్రమాద గర్భిణులను (ఊతిణష్ట ఖీతిబఎ ఖతీవణనిజీనిఇతివబ) ప్రత్యేకంగా గుర్తించి వైద్య అధికారుల పర్యవేక్షణలో ఉంచాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డా.భాస్కర్ రాజు, మెడికల్ ఆఫీసర్ అఫ్రోజ్ జహాన్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# గ్రామాల్లో పారిశుధ్యం లోపించకూడదు

**రైతులు రెండు మూడు రకాల పంటలను వేసేటట్లు అవగాహన కల్పించాలి**
**వేసవిలో త్రాగు నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి**
**యాస్పిరేషనల్ బ్లాక్ సూచికలను వంద శాతం పూర్తి చేయాలి**
**కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి.**



కర్నూలు, డిసెంబర్:02 (శ్రీచక్ర): గ్రామాల్లో పారిశుధ్యం లోపించకూడదని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. మంగళవారం మద్దికెర తహశీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో, రెవెన్యూ, మండల పరిషత్, వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్య శాఖ, ఇరిగేషన్, గ్రామీణ నీటి సరఫరా శాఖ, సంబంధిత మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు నాణ్యతతో చేయాలని సూచించారు. ఇంటింటి చెత్త సేకరణ, త్రాగునీరు, వీధి దీపాలు, స్వర్ణ పంచాయతీ పోర్టల్ అప్డేషన్, అలాగే గ్రామ సచివాలయం సిబ్బంది విధుల నిర్వహణ, హాజరు, సంబంధిత అంశాల పై ఆరా తీశారు. పంచాయతీ ఐవిఆర్ఎస్ కాల్స్ కు సంబంధించి ప్రజల నుండి సానుకూలత వ్యక్తం అయ్యేలా పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. మండలంలో ఇప్పటివరకు ఎన్ని డెలివరీలు చేశారని వైద్య అధికారులను ఆరా తీశారు. గత మాసంలో 9 ప్రసవాలు అయ్యాయని చెప్పారు.. అలాగే హైరిస్క్ గర్భిణీల గుర్తింపు, లెప్రసీ, టీబీ కేసుల గురించి ఆరా తీశారు.. రోజుకు ఎన్ని ఓపీ లు వస్తాయి అని ఆరా తీశారు.. హైరిస్క్ గర్భిణీల ను గుర్తించి, వారికి సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించేలా వైద్యులను ఆదేశించారు. వ్యవసాయానికి సంబంధించి రెండు, మూడు రకాల పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మండలం లో డ్రిప్ ఇరిగేషన్ ను పెంచాలని, సేంద్రీయ వ్యవసాయం చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు..ఈ ప్రాంతంలో ఉద్యాన పంటలు ఎక్కువ సాగించేలా రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు. వేసవిలో తాగునీటికి సమస్యలు లేకుండా ముందస్తు ప్రణాళిక తో తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను వంద శాతం నీటితో నింపాలని ఆదేశించారు.యాస్పిరేషనల్ బ్లాక్ గా మద్దికెర మండలం ఉన్న నేపథ్యంలో వంద శాతం అభివృద్ధి సూచికలను పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విద్యకు సంబంధించి డ్రాపౌట్స్ తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. విద్యార్థులు తల్లిదండ్రుతో వలస వెళ్లి ఉంటే, తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలను వెనక్కు రప్పించి, సీజనల్ హాస్టళ్లలో చేర్పించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ విద్యార్థులు పదవ తరగతి పాస్ అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఐసిడిఎస్ కు సంబంధించి అంగన్వాడీ పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు నిర్దేశించిన విధంగా పోషకాహారం అందచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆర్డీవో భరత్ నాయక్, తహసీల్దార్, ఎంపిడిఓ ,ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బొంతలను పరామర్శించిన బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ పివి



మార్కాపురండిసెంబర్2 శ్రీ చక్రమార్కాపురం బిజెపి సీనియర్ నాయకులు బొంతల కృష్ణ ఇటీవలకాలంలోహైదరాబాదులో హార్ట్ సర్జరీ చేయించుకుని మార్కాపురంకువచ్చివారినివాసంలోఉండగావారిని బిజెపి నాయకులు పీవీ కృష్ణారావు ఎస్ సరోజిని దేవిశెట్టి చంద్రశేఖర్ ఎం చిన్నయ్య డాక్టర్ కిరణ్ సురేష్ తదితరులు పరామర్శించి వారిని త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో యధావిధిగా పాల్గొనాలని తెలియజేయడం జరిగినది పివి కృష్ణారావు మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం

## అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటాం-కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు



మంత్రాలయం, డిసెంబర్ 2,(శ్రీచక్ర) :మంత్రాలయంలో కూడా అనుమతి లేకుండా అక్రమంగా లాడ్జీల, హోమ్ స్టే లు నిర్మిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పంచాయతీ కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి తో కలిసి మంత్రాలయంలో నూతనంగా నిర్మిస్తున్న భవనాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంత్రాలయంలో చాలా మంది తెలిసో తెలియకో పంచాయతీ ద్వారా ఇంటి నిర్మాణం సంభందిత అనుమతులు తీసుకుని లాడ్జీలు, హోమ్ స్టే లు నిర్మిస్తున్నారు. కమర్షియల్ భవనాలు నిర్మించే ముందు కుడా అనుమతి తీసుకుని నిర్మాణాలు చేస్తే మీకు ఎప్పుడు సమస్యలు రావన్నారు. ఇంటి నిర్మాణం తీసుకుని లాడ్జీలు నిర్మిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మండల రైతు సంఘం అధ్యక్షులు మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి ని కలిసిన రామ్మోహన్....,

**మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి కి అభినందనలు తెలిపిన ఇంగిలాల. రామ్మోహన్....,**



కోట నవంబర్ 2 (శ్రీ చక్ర) : కోట మండలం రైతు సంఘం అధ్యక్షులు గా నియమితులైన మారంరెడ్డి.శ్రీధర్ రెడ్డిని సిద్దవరం పంచాయతీకి చెందిన టిడిపి నాయకులు రామ్మోహన్ మర్యాదపూర్వ కంగా కలిసి శాలువాతో సత్కరించి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం కోట మండలంలోని విద్యానగర్ లో నివాసముంటున్న మారంరెడ్డి.శ్రీధర్ రెడ్డి కి గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు కోట మండల రైతు సంఘం అధ్యక్షులుగా మారంరెడ్డి.శ్రీధర్ రెడ్డిని నియమించడం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా మారంరెడ్డి శ్రీధర్ రెడ్డిని సిద్దవరం పంచా యతీ టిడిపి నాయకులు ఇంగిలాల.రామ్మోహన్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.రానున్న రోజుల్లో టీడీపీ ప్రభుత్వంలో మరెన్నో బాధ్యతగల పదువులు పొందాలని ఇంగిలాల రామ్మోహన్ మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి కి తెలిపారు.

# పేద కుటుంబాలకు భరోసాగా సీఎం రిలీఫ్ ఫండ్

**అత్యవసర వైద్యసేవలకు కోట్లాది రూపాయలు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి ఆత్మకూరులో ఇప్పటివరకు 565మందికి రూ.5.72 కోట్లు మంజూరురాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**






ఆత్మకూరు, డిసెంబర్ 2 : శ్రీ చక్ర.పేదల ఆరోగ్యభద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, పేద,మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ భరోసాగా నిలుస్తుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఆత్మకూరు ఆర్అండ్‌బి అతిథిగృహంలో 28 కుటుంబాలకు రూ.35.21 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబసభ్యులకు మంత్రి ఆనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో మన రాష్ట్రంలో, ఇతర రాష్ట్రాల్లోని కార్పొరేటు ఆసుపత్రుల్లో వైద్యచికిత్సలు పొందిన కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా ఒక్కొక్క కుటుంబానికి లక్షలాదిరూపాయలు ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా మంజూరు చేస్తున్నారని చెప్పారు. ఒక్క ఆత్మకూరు నియోజకవర్గంలో తమ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు 565మందికి రూ.5.72కోట్లు మంజూరు చేసి ఆ కుటుంబాలకు అండగా నిలిచినట్లు చెప్పారు. పేదల సంక్షేమంతో పాటు ఆరోగ్య భద్రతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, కమిషనర్ గంగా ప్రసాద్, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురం నూతన జిల్లాలో దొనకొండ, దర్శి లను కలపాలి

**రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి.దార్ల.రత్నకుమార్**

మార్కాపురం,డిసెంబర్ 2 శ్రీ చక్ర మార్కాపురం నూతన జిల్లాలో దర్శి,దొనకొండ కురిచేడులను కలపాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి దార్ల రత్నకుమార్ సోమవారం న ఒక ప్రకటనలో ప్రభుత్వానికి డిమాండ్ చేశారు..ఈ సందర్భంగా ధార్ల రత్నకుమార్ మాట్లాడుతూ ఎలాంటి ఆధాయ వనరులు లేని మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేయడం శోచనీయమని తెలిపారు.ఈ కొత్త జిల్లా ఏర్పాటుతో వాటి పరిధిలోని ప్రాంతాలంతా పురోగతి సాధించేలా ఉండాలని ఆయన అన్నారు.ఇందుకోసం మంచి ఆధాయ వనరులు ఉన్న ప్రాంతాలను కూడా కొత్త జిల్లాలలో కలపాలని ఆయన అభిప్రాయపడ్డారు.కొత్త జిల్లా మార్కాపురంలో శ్రీశైలంను కలకపోగా దర్శి,దొనకొండను కూడా కలపకుండా మరింత అన్యాయం చేశారని ఆయన విమర్శించారు.కొత్త జిల్లా వల్ల కొన్ని వర్గాలకే మేలు జరిగేలా! కొత్త జిల్లాల ఏర్పాటు జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు.ఆర్థిక వనరులను అందించే ప్రాంతాలను కలపకుండా మార్కాపురం జిల్లాను కూటమి సర్కార్ ఏర్పాటు చేయడం తగదన్నారు.కనీసం దర్శి,దొనకొండ ప్రాంతానైనా మార్కాపురం జిల్లాలో కలపాలని ఆయన డిమాండ్ చేశారు..




# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలిపిన తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు:పఠాన్ ఇబ్రహీం ఖాన్



మార్కాపురం, డిసెంబర్ 2 శ్రీ చక్రమార్కాపురం జిల్లా ఆమోదం పట్ల ప్రతిచోట ప్రజలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్ర బాబు నాయుడు కు పాలాభిషేకాలతో కృతజ్ఞతలు తెలుపుతున్నారు అని మార్కాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ ఇబ్రహీం ఖాన్ అన్నారు. ఈ సందర్భంగా పఠాన్ ఇబ్రహీం ఖాన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్రాష్ట్రముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కు మార్కాపురం పట్టణ ప్రజలు పాలాభిషేకాల తోటి కృతజ్ఞతలు తెలుపుతుంటే కొంతమంది వైసీపీ నాయకులు తెలుగుదేశం ప్రభుత్వం మీద శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మీద విషం చిమ్ముతున్నారు.జిల్లాను తేవడం చేతకాక మీ ప్రభుత్వ హయాంలో మార్కాపురం ప్రాంతానికి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు,ఒక మాజీ ఎమ్మెల్యే,ఒక మంత్రి ఉండి కూడా జగన్మోహన్ రెడ్డి ని ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను తెలపలేక జిల్లాని తేలేని మీరు ఈరోజు తెలుగుదేశం పార్టీని మా నాయకులను విమర్శించడం భావ్యం కాదన్నారు.మీరు వెలుగొండ ప్రాజెక్టు విషయంలో జగన్మోహన్ రెడ్డి వెలుగొండ ప్రాజెక్టు దగ్గరికి వచ్చి ఒక ట్యాంకర్ నీరు ప్రాజెక్టులో వేసి జాతికి అంకితం చేస్తున్నామని చెప్పడం భావ్యమా? అని అన్నారు.మా ప్రాంతంలో ఇంతమంది ఎమ్మెల్యేలు ఉండి,ఒక మంత్రి ఉండి కూడా మీ జగన్మోహన్ రెడ్డి ని ఇది తప్పు అని అడగలేని మీరు జిల్లా ఏం సాధించగలుగుతారని పేర్కొన్నారు. శరవేగంతో వెలుగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తూ 456 కోట్ల రూపాయలు ప్రాజెక్టు పనుల కోసం చంద్రబాబు నాయుడు విడుదల చేయడం మీకు తెలీదా? ప్రతిపక్షంలో మేము ఉన్నప్పుడు జిల్లా కోసం ప్రజల ఆకాంక్షను తెలుసుకొని 66 రోజులపాటు నిరాహార దీక్షలు చేసి మీ జగన్మోహన్ రెడ్డిని మేము మెప్పించకపోయినా అప్పట్లో మా చంద్రబాబు నాయుడు ను మెప్పించగలిగామన్నారు.మన ప్రాంత ప్రజల ఆకాంక్షను ఆయనకు అర్ధమైనట్టు అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అర్థం కాలేదు.కానీ మన ప్రాంతంలో ఉండే ఎమ్మెల్యేలు గానీ,మంత్రులు గాని అర్థమయ్యేటట్లు చెప్పగలిగారా?ఆసమయంలోనారాచంద్రబాబు నాయుడు గారు మార్కాపురం పట్టణంలో వారి పుట్టినరోజు జరుపుకోవడం,అదే రోజు జిల్లా ఇస్తానని ప్రకటించడం ఆయన మా కూటమి ప్రభుత్వం వచ్చిన ఒకటిన్నర సంవత్సరం లోపే జిల్లా ప్రకటించడం మీకు జీర్ణం కాక మా ప్రభుత్వం మీద మాశాసనసభ్యులు కందులనారాయణ రెడ్డి మీద విషం చిమ్మడంమీకుస బబు గా అనిపిస్తుందా? 2026 సంవత్సరంలో వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేసి చూపిస్తామని మా నాయకులు చంద్రబాబు నాయుడు శరవేగంగా వెలుగొండ పనులు పూర్తి చేస్తున్నారు.మా నాయకులు కందుల నారాయణ రెడ్డి వెలుగొండ ప్రాజెక్టు కు ఒకసారి ముఖ్యమంత్రి ని తీసుకు రావడం జరిగిందని తెలిపారు.రెండుసార్లు నీటిపారుదల శాఖ మంత్రి అయిన నిమ్మల రామనాయుడు ని కూడా నాలుగు రోజుల వ్యవధిలోనే రెండుసార్లు వెలుగొండ ప్రాజెక్టుకు తీసుకురావడం జరిగిందన్నారు.. మరల ముఖ్య మంత్రి వెలుగొండ ప్రాజెక్టుకు రావడానికి సిద్ధంగా ఉన్నారు.మీరు సాధించ లేని వెలుగొండ ప్రాజెక్టుకు 2026 వ సంవత్సరంలో మా కూటమి నాయకులు చంద్రబాబు పవన్ కళ్యాణ్, నారా లోకేష్, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డినీరు ఇచ్చి మీకు చూపిస్తారని తెలిపారు...

## స్కూల్ బస్సులను తనిఖీ చేసిన రవాణా శాఖ అధికారులు

మార్కాపురం డిసెంబర్ 2 శ్రీ చక్రమార్కాపురం ఆంధ్రప్రదేశ్ రవాణా కమిషనర్ మరియు ప్రకాశం జిల్లా ఉవ రవాణా శాఖ అధికారి ఆర్ సుశీలఆదేశాలమేరకుమార్కాపురం డివిజన్ పరిధిలో ఉన్న స్కూల్ బస్సులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం అయినది ఈ డ్రైవ్ లో భాగంగా మార్కాపురంలో 21స్కూల్ బస్సులను తనిఖీ చేయడం జరిగింది ఈ తనిఖీలు భాగంగా 3స్కూల్ బస్సులకి ఈఆూా లేని కారణం గా మార్కాపురం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ మాధవరావు నోటిష్ ఇవ్వడం జరిగింది నోటిష్ లో 10 రోజులు వారికీ గడువు ఇవ్వడం ఐనది 10 రోజులు ఈఆూా లేని యడల బస్సులు సీజ్ చేయడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది,బస్సులకితప్పనిసరిగాఉండవలసిన మరియు పాటించవలసిన నియమాలు:1.. ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఉండాలి మరియు ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఉన్న దగ్గర అక్కడ ఉన్న సీట్లు తొలగించాలి2. ప్రతి సీటు దగ్గర హేమర్ తప్పనిసరిగా ఉండాలి 3. ఫైరు సిలిండర్లు తప్పనిసరిగా ఉండాలి4. ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్ ఉండాలి 5. వెహికల్ ఇంజిన్ కి తప్పనిసరిగా ఈఆూా బిగించాలి 01-అక్టోబర్- 2019, తరువాతి మోడల్ స్కూల్ బస్సులకి తప్పనిసరిగా ఈఆూా బిగించి ఉండాలి అలా లేనియెడల స్కూల్ బస్సులకు జరిమానా విధించి సీజ్ చేయడం జరుగుతుంది అని ఇందులో భాగంగా స్కూల్ బస్సు యాజమాన్యానికి ప్రభుత్వం పెట్టిన నియమాలను తప్పనిసరిగా పాటించాలి అలా పాటించండి ఎడల కఠిన చర్యలు జరిమానా విధించి వెహికల్ సీజ్ చేయడం జరుగుతుంది




## కోట చల్ల కాలువ ఆనకట్టను పరిశీలిస్తున్న అధికారులు



కోట నవంబర్ 2 (శ్రీ చక్ర) : కోట మండలంలోని కోట క్రాస్ రోడ్డు సమీపంలో ఉన్న చల్ల కాలువ ఆనకట్టను,కాలువ సిస్టంను సోమవారం స్థానిక తాహసిల్దార్ కటారి.జయ జయ రావు,ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్ లు క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా దిత్వా తుఫాన్ లో భాగంగా స్థానిక అధికారులు కాలువ పై పొర్లుతున్న వరదనీటి ప్రవాహం యొక్క తీరు పై ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది.కాలువకు సంబందించిన గేట్లు స్థితిగతులను సంబంధిత అధికారులును తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏ ఈ మునిరత్నం,ఆర్ ఐ ప్రసాద్,వి ఆర్ ఓ కృష్ణయ్య లు ఉన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారం లక్ష్యంగా ప్రజాదర్బార్

**ప్రజాదర్బార్ లో మంత్రి వాసంశెట్టి సుభాష్**



రామచంద్రపురం, డిసెంబర్ 2 (శ్రీచక్ర)ప్రజా సమస్యలు పరిష్కారం లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మంగళ వారం రామచంద్రపురం మంత్రి క్యాంపు కార్యాలయంలో వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజాదర్బార్లో పలు గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొని మంత్రి సుభాష్ కు అర్జీలు అందజేశారు. స్వీకరించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలోని సమస్యలన్నీ ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సమస్య అయినా త్వరగా తిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రామచంద్రపురం లో ఏ సమస్యఅయిన నా దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నామని ఎలాంటి సమస్యలను నా దృష్టి తీసుకురావాలని కార్యకర్తలకు ప్రజలకు సూచించారు. నన్ను గెలిపించిన ప్రతి కార్యకర్తకు ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, రామచంద్రపురం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవల్లి శివ, కంచుమర్తి బాబురావు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.



## వివాదాలకు తావు లేకుండా సర్వే చేయాలి స్వమిత్వపై సమీక్షా సమావేశం



కాజులూరు, డిసెంబర్ 2( శ్రీచక్ర)స్వామిత్వ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ పరిధిలో నిర్వహించే సర్వేలు వివాదాలు తావు లేకుండా నిర్వహించాలని కాజులూరు ఎంపీడీవో జె. రాంబాబు, తహసిల్దార్ ఠాగూర్లు పేర్కొన్నారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలోగ్రామ పంచాయతీ పరిధిలోగల ఇళ్ళు, స్థలాలను, సర్వే చేసే విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు ,సలహాలు తెలియచేశారు. అలాగే సర్వే పూర్తయిన తర్వాత భూమి,ఇళ్ళు అక్కుదారులకు భూహక్కు కార్డులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.డిప్యూటీ ఎంపీడీవో చక్రపాణి,డి ఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవో ముద్రగడ సత్యనారాయణ మూర్తి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులు, మండల సర్వేయర్లు , వీఆర్వోలతో ఈ సమీక్షా సమావేశం నిర్వహించారు.

## మోడరన్ హ్యూమానిటీ క్లబ్ 51వ యూనిట్ చైర్మన్ గా ప్రముఖ పారిశ్రామికవేత్త సత్తి సుబ్బారెడ్డి



రామచంద్రపురం, డిసెంబర్ 2 (శ్రీచక్ర)రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు యూనివర్సల్ సింగిల్ ఫ్యామిలీ భావనతో త్వరలో ప్రారంభించనున్న మోడరన్ హ్యూమానిటీ క్లబ్ ఆవిష్కరణలో భాగంగా మంగళవారం రామచంద్రపురం మండలం తోటపేటకి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త సత్తి సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా మోడరన్ హ్యూమానిటీ క్లబ్ కి సంబందించిన ప్రతిపాదనను సుబ్బారెడ్డికి జి. వి. రావు వివరించారు. హ్యూమానిటీ క్లబ్ యూనిట్ చైర్మన్ గా ఆయనను జి. వి. రావు సాదరంగా ఆహ్వానించారు. తన ప్రతిపాదనకు సుబ్బారెడ్డి సానుకూలంగా స్పందించినట్లు జి. వి. రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని దశలవారీగా మరింత విస్తృతం చేస్తూ ప్రణాళికబద్ధంగా ముందుకు అడుగులు వేస్తున్నట్లు జి. వి. రావు పేర్కొన్నారు. "ఆకలి లేని సమాజం" మన వంతు ప్రయత్నం అనే ఆశయ సాధనతో తాను తలపెట్టిన ఈ కార్యక్రమానికి మోడరన్ శ్రేయోభిలాషుల నుండి విశేష స్పందన వస్తుందని జి.వి.రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి ముందుకు వస్తున్న ప్రతి ఒక్కరికి రావు ధన్యవాదాలు తెలియజేశారు.

## సర్పంచ్ స్థానాలకు పోటెత్తిన నామినేషన్లు.. ఏర్పాట్లలో విఫలమైన ప్రభుత్వ యంత్రాంగం



కొల్లాపూర్ : నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గంలో రెండో దఫా నామినేషన్ల ముగింపు రోజైన మంగళవారం సర్పంచ్, వార్డ్ మెంబర్ స్థానాలకు నామినేషన్లు వేసేందుకు నామినేషన్ కేంద్రాలకు అభ్యర్థులు భారీ ఎత్తున తరలివచ్చారు. సమయం సమీపిస్తుండడంతో తమ నామినేషన్ పత్రాలను ముందుగా తీసుకోవాలని అభ్యర్థులు పోటీ పడడంతో కొన్ని నామినేషన్ కేంద్రాలలో గందరగోళం నెలకొంది. సింగోటంలోని నామినేషన్ కేంద్రంలో సింగోటం, యన్మన్ బెట్ల, మాచినేనిపల్లి గ్రామాల నుంచి అభ్యర్థులందరూ నామినేషన్ కేంద్రంలోకి రావడంతో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది.పోలీసులు జోక్యం చేసుకొని అభ్యర్థులు కానివారిని నామినేషన్ కేంద్రం నుంచి బయటకు పంపించారు. సింగోటం, కుడికిల్ల, ఎల్లూరు, రామాపురం నామినేషన్ కేంద్రాలలో కూడా ఇదే గందరగోళ పరిస్థితి నెలకొన్నది. పెద్దకొత్తపల్లి, కోడేరు, పెంట్లవెల్లి మండలాల పరిధిలోని నామినేషన్ కేంద్రాలలో కూడా భారీ ఎత్తున అభ్యర్థులు తరలి రావడంతో నామినేషన్ కేంద్రాలన్నీ జనసంచారంతో నిండి ఉన్నాయి. అరకొర బందోబస్తు .. నామినేషన్ కేంద్రాలలో చివరి రోజైన మంగళవారం నామినేషన్ వేసేందుకు అభ్యర్థులు తమ అనుచరులతో తరలి రావడంతో జన సందోహాన్ని కంట్రోల్ చేసేందుకు సరిపడా బందోబస్తు లేదు.నామినేషన్ కేంద్రాలలో ఇద్దరు చొప్పున మాత్రమే పోలీస్ బందోబస్తు ఉన్నది.

# పశ్చిమ ప్రకాశం విద్యావంతుల మరియు మేధావుల వేదిక



మార్కాపురం డిసెంబర్ 2 శ్రీ చక్రమార్కాపురం జిల్లా సాధన సమితి ,కంభం యొక్క సంయుక్త ఆధ్వర్యంలో ఈరోజు అనగా 02 12 2025 తేదీన మార్కాపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం యొక్క ప్రధాన ఎజెండా ఇటీవల ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రకటించిన నూతన జిల్లా అయిన మార్కాపురం జిల్లా గురించి ఈ సమావేశంలో పశ్చిమ ప్రకాశం విద్యావంతుల మేధావుల వేదిక కార్యవర్గ సభ్యులు ఈద చెన్నయ్య ఓరుగంటి మల్లిక్, అన్నపురెడ్డి వీరారెడ్డి మార్కాపురం జిల్లా సాధన సమితి కంభం అధ్యక్షులు దేవిరెడ్డి నాగేంద్రుడు ,గౌరవ అధ్యక్షులు మినిగ ప్రసాద్ మరియు జమ్ములదిన్నె మధుసూదనరావు మరియు ప్రముఖ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు అందే నాసరయ్య గారు తదితరులు పాల్గొనడం జరిగింది .ముందుగా నూతన జిల్లా అయిన మార్కాపురం జిల్లాను ప్రత్యేక జిల్లాగా ప్రకటించిన కూటమి ప్రభుత్వానికి అదేవిధంగా గౌరవనీయ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మా యొక్క తరఫున స్వాగతిస్తూ, ధన్యవాదములు తెలియజేస్తున్నాము. అయితే ఇందుమూలంగా కొన్ని అభ్యంతరాలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకురావలెనని అభిప్రాయపడ్డాం .1973లో నాగార్జునసాగర్ పొడి కాలువను మార్కాపురం ప్రాంతానికి తీసుకురావాలని అనేక ఉద్యమాలు చేసినప్పటికీ ఈ ప్రాంతానికి నీరు ఇవ్వకుండా దర్శి, కురిచేడు ప్రాంతాలకు తీసుకెళ్లి ఈ ప్రాంతానికి అన్యాయం చేశారు. అదేవిధంగా 1971 లో పూర్వం కర్నూలు జిల్లాలో భాగమైన మార్కాపురం డివిజన్ కలుపుతూ ప్రకాశం జిల్లాగా ఏర్పాటు చేసినప్పుడు ఈ వెనుకబడిన రాయలసీమ సంస్కృతి సంప్రదాయాల నేపథ్యం ఉన్న మార్కాపురం డివిజన్ కు 19 శాతం నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరిస్తామని ఆనాడు అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగింది. అది నెరవేరలేదు. మరియు 2014 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాజధాని ఎంపిక విషయంలో కేంద్ర ప్రభుత్వం శ్రీ శివరామకృష్ణన్ కమిటీ నియమించినప్పుడు రాజధానికి ఏర్పాటుకు అనుకూలమైన దొనకొండ అనుకూలమైనదిగా తమ నివేదికలో తెలియజేసిన విషయం మనందరికీ తెలిసిందే అయితే ఆ తర్వాత రాజధానిని అమరావతికి మార్చటం జరిగింది. కొండ ప్రాంతాన్ని రాజధాని కాకుండా చేశారు ఆశలను కూడా వదులుకున్నాము. ఆ తరువాత ప్రభుత్వం దొనకొండ ప్రాంతాన్ని పారిశ్రామిక కారిడార్ గా ప్రకటించి పెట్టుబడులు తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చెందించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నో ప్రణాళికలు రచించినప్పటికీ చేసినప్పటికీ ఒక అడుగు కూడా ముందుకు వేయలేని పరిస్థితిని కూడా చూశాం. మరియు ఆ తర్వాత వచ్చిన వైయస్సార్సీపి ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు కూడా ఈ ప్రాంతంలో దొనకొండ ప్రాంతంలో పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి అనేక ప్రణాళికల రూపొందించి దీనికి కృషి చేసినప్పటికీఅవన్నీకూడాఅమలుకు నోచుకోలేదు. మరి ఇప్పుడు గతం నాలుగైదు సంవత్సరాలుగా ఈ ప్రాంత వాసులు ప్రత్యేక జిల్లా మార్కాపురం జిల్లా కావాలని నిరసనలు, ధర్నాలు, ఉద్యమాలతో ఉద్యమాలను చేసినప్పటికీ దర్శి కనిగిరి మార్కాపురం గిద్దలూరు ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గాలతో కూడిన నూతన మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినప్పటికీ ఇటీవల కాలంలో మంత్రివర్గ సమావేశంలో దర్శి నియోజకవర్గం కూటమి ప్రభుత్వం ప్రకటించింది అయితేనాలుగునియోజకవర్గాలతో కూడిన మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించినప్పటికీ అందుకు అన్ని రాజకీయ పార్టీలు మేధావులు విద్యావంతులు మరియు సామాజిక కార్యకర్తలు స్వాగతించినప్పటికీ ఒక రాజధాని అర్హతలు గల దొనకొండ ప్రాంతాన్ని మరియు పారిశ్రామిక నా అభివృద్ధి చెందడానికి అవకాశం గలదొనకొండ ప్రాంతాన్నిమినహాయించిదర్శినియోజకవర్గాన్నిమినహాయించినాలుగుఅసెంబ్లీనియోజకవర్గాలతో కూడిన మార్కాపురం జిల్లాను ప్రకటించడంతో ఈ ప్రాంత వాసులమైన మేము నిరాశ చెందుతున్నాము అదేవిధంగా ఈ నూతనంగా ఏర్పాటైన మార్కాపురం జిల్లాకు అనేక పేర్లు కొందరు ప్రముఖుల పేర్లు పెట్టాలని చాలామంది డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో మేము తెలియజేయునది ఏమనగా మార్కాపురం అంటేనే పలకలకు ప్రసిద్ధి చెందినది ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మార్కాపురం పలక మొట్టమొదటి ప్రపంచంలోనే విద్యను , అక్షరాలను రూపుదిద్దుకున్నది పలక ఇటువంటి ప్రఖ్యాతిగాంచిన మార్కాపురం ఇతర పేర్లు పెట్టకూడదని చారిత్రకంగా సాంస్కృతికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన మార్కాపురం పేరును మాత్రమే దీనికి పెట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాం. ప్రధానంగా ఈ పత్రిక సమావేశం ద్వారా ప్రభుత్వానికి తెలియజేయునది ఏమనగా మార్కాపురం పేరును యధావిధిగా ఉంచాలి. నూతనంగా ఏర్పడబోవు మార్కాపురం జిల్లాలో దొనకొండ రాజధాని పారిశ్రామిక క్యారిడాను కలపాలి ఈ నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పదేళ్లపాటు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ప్రకటించాలి ఈ ప్రాంతానికి ప్రాంత వ్యవసాయ రైతులకు నిలవైన వెలుగొండ ప్రాజెక్టు పనులను 2026 సంవత్సరంలోపు పూర్తి చేసి నిరండిచాలి. డిమాండ్ చేస్తున్నాము .ఇట్లు ఓరుగంటి మల్లి పశ్చిమ ప్రకాశం విద్యావంతుల మరియు మేధావుల వేదిక మార్కాపురం

## వైసీపీ నుంచి టిడిపి గూటికి .మంత్రి సుభాష్ సమక్షంలో టిడిపిలో చేరికలు





రామచంద్రపురం, డిసెంబర్ 2 (శ్రీచక్ర) రామచంద్రపురం నియోజకవర్గానికి చెందిన పలువురు వైసీపీ శ్రేణులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి ఇప్పటికే పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరగా తాజాగా మంగళవారం. కె. గంగవరం గ్రామ సర్పంచ్ కోటి లక్ష్మీనరసమ్మ వెంకట్రావు, రామచంద్రపురం రూరల్ అన్నయ్య పేట గ్రామం నుంచి వైసీపీలో గత 15 సంవత్సరాలుగా కీలక పాత్ర పోషిస్తున్న యువ నాయకుడు బొమ్మోత్తుల అబ్బాయి నాయుడుతో పాటు పలువురు ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్ సారథ్యంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆయన సత్యం సమక్షంలో టిడిపి కండువా కప్పుకున్నారు.ఈచేరికలు రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగాయి. పార్టీలో చేరిన వారందరినీ మంత్రి సుభాష్, ఆయన సత్యంలు సాదరంగా ఆహ్వానించారు. పార్టీ నాయకులందరినీ కలుపుకొని, టిడిపి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా కృషి చేయాలని ఈసందర్భంగా మంత్రి సుభాష్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డులుగా ప్రధాన రహదారులు

<u>నియోజకవర్గంలో రహదారుల వెంబడి విచ్చలవిడిగా చెత్తాచెదారం</u>
<u>పచ్చదనం- పరిశుభ్రతకు తూట్లు</u>
<u>రహదారులపై వ్యర్థ పదార్థాలు- కుక్కలు సైరా విహారం</u>
<u>చెత్తను అంటించడంతో పొగతో రహదారి చోదకులకు ఆటంకం</u>
<u>మంత్రి ఇలాకాలో చోద్యం చూస్తున్న అధికారులు</u>







రామచంద్రపురం, డిసెంబర్ 2 (శ్రీచక్ర)రామచంద్రపురం నియోజవర్గంలో డంపింగ్ యార్డులుగా ప్రధాన రహదారులను పలు చోట్ల పంచాయతీలు ఎంచుకున్నాయి.దీంతో చెత్త చెదారం రహదారులు వెంబడి విచ్చలవిడిగా వాహనాలతో సైతం తరలిస్తూ చేతులు దులుపుకుంటున్న వైనం రహదారి చోదకులను నిత్యం ఇబ్బందులకు గురిచేస్తున్నా అధికారులు మాత్రం ఏమీ పట్టనట్లు చోద్యం చూస్తున్నారు. వివరాల్లోకెళితే రామచంద్రపురం నియోజకవర్గంలో కాజులూరు, కే .గంగవరం రామచంద్రపురం రూరల్, తదితర ప్రాంతాల్లో గ్రామపంచాయతీలు పరిధిలో గల ప్రధాన రహదారులు వెంబడి చెత్తాచెదారాన్ని విచ్చలవిడిగా వేస్తూ రహదారి సోదకులకు నిత్యం అసౌకర్యం కలిగిస్తున్నా అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. దీంతో చెత్తాచెదారంతో పాటు మిగిలిన ఆహార పదార్థాలు తదితర వ్యర్థాలు ఇక్కడే తరలించి వేయడంతో కుక్కలు వీటికి అలవాటు పడి చెత్తాచెదానన్ని రహదారులపై తీసుకొచ్చి వదిలివేయడంతో రహదారులను అస్తవ్యస్తంగా తయారు చేస్తున్నాయి, కుక్కలు రహదారులపై స్వైర విహారం చేస్తున్నాయి.అలాగే పేరుకుపోయిన చెత్తని అంటించి వేయడంతో పొగ భారీగా రహదారులపై చేరుకునే రహదారి తహచోధకులకు అసౌకర్యాన్ని కలిగిస్తున్నారు. ఈ పొగ కారణంగా రహదారి స్పష్టంగా కనిపించక పలుమార్లు ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. దీంతో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక యజ్ఞంలా చేపట్టిన పచ్చదనం-పరిశుభ్రతకు అప్పట్లో ఒక ప్రత్యేకత సంతరించుకుంది. కానీ మూడో శనివారం వచ్చినప్పుడు మాత్రమే తూతూ మంత్రంగా చేస్తూ కార్యక్రమాన్ని చేపట్టి మమ అనిపించి చేతులు దులుపుకుంటున్నారు. దీనిపై సంబంధిత అధికారులు సైతం ప్రత్యేక దృష్టి సారించకపోవడం ప్రధాన కారణంగా చెప్పవచ్చు. కార్యక్రమం ప్రారంభించిన కొత్తలో ఒకానొక దశలో విధిగా చేపట్టిన కార్యక్రమం, రాను రాను నిర్లక్ష్యానికి గురై కేవలం ఫోటోలుకే పరిమితమై ప్రభుత్వ ఆశయానికి తూట్లు పొడుస్తున్నారు. దీనికి ప్రత్యక్ష సాక్ష్యం ప్రధాన రహదారులపై పెంట కుప్పలు దర్శనం ఇవ్వటమే నిదర్శనంగా చెప్పవచ్చు. అలాగే చెత్త చెదరాన్ని వాహనాలపై పలుచోట్ల నుండి రాత్రికి రాత్రి తరలించి వేరే ప్రాంతాల్లో వదిలేయడం కూడా ఇక్కడ చర్చనీయా మారింది. దీన్ని ముఖ్యంగా అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు , తమ ప్రాంతానికి సంబంధం లేని చెత్త చెదరాన్ని ఇక్కడ వదిలేయటం ఎంతవరకు కరెక్ట్ అనే ఆలోచనలో సైతం ప్రజలు ఆగ్రహం వెలుబుచ్చుతున్నారు. ముఖ్యంగా రామచంద్రపురం నియోజకవర్గంలో ద్రాక్షారామ-యానం , కాకినాడ- కోటిపల్లి, రామచంద్రపురం నుండి వయా వెల్ల మీదుగా ఉండూరు ప్రధాన రహదారి వెంబడి చెత్త చెదారం చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. ఇక్కడ ఒక వైపు ప్రధాన రహదారి మరోవైపు కోరంగి కెనాల్ ఉండడంతో ఈ చెత్త చెదరం కెనాల్ లోకి వెళ్లడం కూడా మీరు కలుషితం అవుతుందని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు ముఖ్యంగా కోరంగి కెనాల్ నుండి గొల్లపాలెం బారి రక్షిత మంచినీరు ప్రాజెక్టు తోపాటు పలుచోట్ల చెరువులకు త్రాగునీరు కోసం నీరు సరఫరా అవుతుంది. ఇలా చెత్త చెదారం కాలువలో కలిస్తే కలుషిత నీరు తాగాల్సి వస్తుందని పలుచోట్ల ప్రజల సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి ఏదైనా తేడా వచ్చినప్పుడు మాత్రమే స్పందించే అధికారులు సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో అధికారులు సైతం శ్రద్ధ చూపకుండా ఉండటం కూడా ఒక కారణంగా చెప్పవచ్చు.ఇవే రహదారులపై జిల్లా ఉన్నతాధికారులు కూడా నిత్యం ప్రయాణిస్తున్నా వీటిపై శ్రద్ధ చూపకపోవడం విచారకరమే. ఏది ఏమైనా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఇలాకలో ప్రభుత్వం ఒక యజ్ఞంలా తలపెట్టిన పచ్చదనం- పరిశుభ్రతకు తూట్లు పొడుస్తున్న గ్రామీణ పంచాయతీ అధికారుల నిర్లక్ష్యాన్ని ఇకపై నైనా ఏ స్థాయిలో అదుపు చేయగలరో నియోజకవర్గంలో ప్రజలు వేచి చూడాల్సిందే.

# వంటింట్లో ఒక్క పదార్ధంతో బరువుకు చెక్ పెట్టొచ్చు!



బరువు తగ్గించడానికి మన వంటింట్లో నిత్యం ఉపయోగించే అనేక పదార్థాలు ఎంతగానో దోహదం చేస్తాయి. ముఖ్యంగా మన వంటింట్లో ఉపయోగించే ధనియాలు బరువు తగ్గించడానికి బాగా ఉపయోగపడతాయి. యాంటీ ఆక్సిడెంట్లు మరియు విటమిన్లతో సమృద్ధిగా ఉండి, జీర్ణక్రియకు మరియు మెటబాలిజంకి మద్దతు ఇవ్వడానికి ఉపయోగపడే ధనియాలు బరువు తగ్గడానికి కూడా దోహదం చేస్తాయి. ఇక బరువును తగ్గించడంలో కీలకంగా ఉండే ధనియాల గురించి ప్రస్తుతం మనం తెలుసుకుందాం. ధనియాలతో చెడు కొలెస్ట్రాల్ కు చెక్.. ఆరోగ్యం ధనియాలు ఆహార ఫైబర్ ను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇది మన శరీరంలో జీర్ణక్రియకు సహాయం చేస్తుంది. అంతేకాదు ఎక్కువ తినడాన్ని కూడా నిరోధిస్తుంది. ధనియాలు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని పెంపొందించడానికి దోహదం చేస్తాయి. ప్రతిరోజు మన భోజనంలో ధనియాలు ఉండేలా చూసుకుంటే మొత్తం ఆరోగ్యానికి దోహదం చేస్తుంది ధనియాలను ఆహారంలో ఇలా చేర్చుకుంటే బెస్ట్ ధనియాలను మనం వివిధ రూపాలలో ఉపయోగించవచ్చు. రాత్రంతా నానబెట్టి నీళ్లను ఉదయం తాగడం ఒక విధానం అయితే కొద్దిగా వేయించి పొడి చేసుకుని ఉదయం వేడినీళ్లలో కలుపుకొని తాగడం మరొక విధానం. ఇది మాత్రమే కాకుండా మనం చేసుకునే వంటలలో ధనియాల పొడిని, ధనియాలను కలుపుకొని చేసుకోవడం కూడా మనకు ఎంతగానో దోహదం చేస్తుంది. ఖనీలివతీవట ఃఎ ాఇఎఖ ధనియాలలో పోషకాలు ఇలా వివిధ రకాల సూప్ లలో, కూరలలో, సలాడ్లలో ధనియాలను చేర్చుకుంటే మనకు ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. వంద గ్రాముల ధనియాలలో 298 క్యాలరీలు ఉంటాయి. 12.37 గ్రాముల ప్రోటీన్, 41.9 గ్రాముల డైటరీ ఫైబర్, 709 మిల్లీగ్రాముల క్యాల్షియం, 16.32 మిల్లీగ్రాముల ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ధనియాలు మన కండరాల నిర్మాణానికి, ఎముకల ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. ం సహజ ప్రత్యామ్నాయాల కోసం చూసే వారికి ధనియాలు బెస్ట్ మన శరీరానికి కావలసిన ప్రోటీన్ అందించటానికి కూడా దోహదం చేస్తాయి. ఆరోగ్యంగా ఉండడానికి సహజ ప్రత్యామ్నాయాల కోసం ప్రజలు చూస్తున్న క్రమంలో మన వంటింట్లో ఉండే అనేక పదార్థాలు ఆరోగ్యాన్ని ఇవ్వడానికి దోహదం చేస్తున్నాయి. బరువును తగ్గించడానికి కీలకంగా పనిచేస్తున్నాయి.అయితే ప్రతీరోజూ క్రమ పద్ధతిలో, నిర్దిష్ట మోతాదులో వాడాల్సి ఉంటుంది.

# ఆరోగ్యకరమైన, అందమైన కనుబొమ్మలకు ఈ ఆహారాలు బెస్ట్!

ముఖ సౌందర్యాన్ని పెంచే వాటిలో కనుబొమ్మలు ముఖ్యమైనవి .అటువంటి కనుబొమ్మలు అందంగా ఉంటే ముఖం అందంగా కనిపిస్తుంది. కనుబొమ్మలు ముఖ ప్రదర్శనను గణనీయంగా ప్రభావితం చేయగలవు. అయితే చాలామంది కనుబొమ్మల యొక్క ఆరోగ్యం గురించి పట్టించుకోరు. ఆరోగ్యకరమైన కనుబొమ్మలు, ఎత్తయిన మందపాటి కనుబొమ్మలు కావాలంటే అందుకు మనం తీసుకునే ఆహారం కూడా కీలక భూమిక పోషిస్తుంది. ఆరోగ్యకరమైన కనుబొమ్మలకు బెస్ట్ ఆహారం ఆరోగ్యకరమైన కనుబొమ్మలను నిర్వహించడంలో ఆహారం పాత్ర ఏమిటి? ఎటువంటి ఆహారం కనుబొమ్మల ఆరోగ్యాన్ని కాపాడుతుందో తెలుసుకుందాం. ప్రోటీన్ పుష్కలంగా ఉన్న ఆహారం కనుబొమ్మలు అందంగా, మందంగా పెరగడానికి దోహదం చేస్తాయి. గుడ్లు, లీన్ మాంసం, పప్పులు కనుబొమ్మలు ఆరోగ్యంగా పెరగడానికి అద్భుతమైన వనరులు. ఇవి కెరాటిన్ ను అందిస్తాయి. ప్రోటీన్లను ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఆరోగ్యకరమైన కనుబొమ్మలు సొంతమవుతాయి. ఐరన్, జింక్ ఉన్న ఆహారాలతో వత్తుగా కనుబొమ్మలు కనుబొమ్మల ఆరోగ్యానికి ఇనుము మరియు జింక్ కూడా ముఖ్యమైనవి. ఐరన్ ఎర్ర రక్త కణాలు ఆక్సిజన్ ను తీసుకు వెళ్ళడానికి దోహదం చేస్తుంది. జింక్ జుట్టు మరమ్మతుకు, ఎదుగుదలకు దోహదం చేస్తుంది ఐరన్ పుష్కలంగా ఉన్న ఆహారాలను, జింక్ పుష్కలంగా ఉన్న ఆహారాలను తీసుకోవడం వల్ల కనుబొమ్మలు ఒత్తుగా



అందంగా పెరుగుతాయి. ఈ ఆహారాలతో కనుబొమ్మలకు మేలు విటమిన్ ఈ కనుబొమ్మల ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. విటమిన్ ఈ లో ఉన్న యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలతో, రక్తప్రసరణ మెరుగుపడుతుంది. జుట్టు పెరుగుదల బాగుంటుంది. బాదంపప్పు, సన్ ఫ్లవర్ విత్తనాలు విటమిన్ ఈ కి మంచి వనరులు. వీటిని ఆహారంలో చేర్చడం కనుబొమ్మల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బయోటిన్, విటమిన్ బి జుట్టు పెరుగుదలకు కీలకం. ం సమతుల్య ఆహారంతో ఆరోగ్యవంతమైన కనుబొమ్మలు ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు కూడా జుట్టు ఆరోగ్యానికి మద్దతు నిస్తాయి. ఇవి కూడా కనుబొమ్మల పూర్తి ఎదుగుదలకు దోహదం చేస్తాయి. సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం వల్ల కనుబొమ్మలు అందంగా ముఖ సౌందర్యాన్ని పెంచే విధంగా తయారవుతాయి. కనుక ఆహారం ఆరోగ్యాన్నే కాదు అందాన్ని కూడా ఇస్తుంది అనే విషయాన్ని గుర్తుంచుకొని అందమైన కనుబొమ్మల కోసం పైన పేర్కొన్న ఆహారాలను తినండి.

# ఖాళీ కడుపుతో టీ, కాఫీల్లో ఏది తీసుకుంటే మంచిదో తెలుసుకోవడానికి ఓ లుక్కేయండి



కాఫీ, టీ రెండూ ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది ఇష్టపడే పానీయాలు. ఇవి శరీరాన్ని ఉత్తేజపరిచి, మనస్సును చురుకుగా ఉంచుతాయి. ఈ రెండింటిలో ఏది ఎక్కువ శక్తిని ఇస్తుంది అనే ప్రశ్న చాలామందిలో ఉంటుంది. వాస్తవానికి, మీ శరీర ప్రతిస్పందన, కెఫిన్ స్థాయిలు, మీరు కోరుకునే శక్తి రకాన్ని బట్టి దీనికి సమాధానం ఉంటుంది. ఖాళీ కడుపుతో కాఫీ తక్షణ శక్తిని ఇస్తే, టీ దీర్ఘకాలిక ప్రశాంతతను అందిస్తుంది. శరీరానికి అవసరమైన శక్తిని అందించడంలో ఈ రెండూ తమదైన పాత్ర పోషిస్తాయి. 1. కెఫిన్ మోతాదులో కాఫీదే పైచేయి కాఫీలో టీ కంటే రెట్టింపు కెఫిన్ ఉంటుంది. ఒక కప్పు కాఫీ లో సాధారణంగా 80-120 మిల్లీగ్రాముల కెఫిన్ ఉండగా, ఒక కప్పు టీ (బ్లాక్/గ్రీన్)లో 20-60 మి.గ్రా కెఫిన్ ఉంటుంది. అంటే, కాఫీ తక్షణమే, బలంగా శక్తిని అందిస్తుంది. ముఖ్యంగా అలసిపోయినప్పుడు ఇది బాగా పనిచేస్తుంది. టీ మాత్రం తేలికపాటి, స్థిరమైన శక్తిని ఇస్తుంది. 2. చురుకుదనం, ప్రశాంతత కాఫీ తక్షణ చురుకుదనాన్ని ఇస్తుంది. ఇది కొన్నిసార్లు వణుకు, గుండె దడ, ఆకస్మిక శక్తి క్షీణతకు దారితీయవచ్చు. టీలో ఉండే ఎ-థియానైన్ అనే అమైనో ఆమ్లం ప్రశాంతమైన ఏకాగ్రత, స్థిరమైన శక్తిని, తక్కువ ఆందోళనను అందిస్తుంది. కాబట్టి తక్షణ ఉత్తేజానికి కాఫీ, ప్రశాంతమైన ఏకాగ్రతకు టీ మంచి ఎంపికలు. 3. ఎనర్జీ లెవెల్స్.. కాఫీ త్వరగా శక్తిని ఇచ్చి త్వరగా తగ్గిపోతుంది. కొన్ని గంటల తర్వాత శక్తి క్షీణతకు దారితీయవచ్చు. ఎ-థియానైన్ వల్ల టీలోని కెఫిన్ నెమ్మదిగా విడుదల అవుతుంది. ఇది స్థిరమైన ఏకాగ్రత, దీర్ఘకాలిక మానసిక స్పష్టతను ఇస్తుంది. అందువల్ల, ఎక్కువసేపు చదవాలన్నా లేదా పని చేయాలన్నా టీ మంచిది. 4. ఆరోగ్య ప్రయోజనాలు కాఫీ, టీ రెండూ యాంటీఆక్సిడెంట్ ప్రయోజనాలను అందిస్తాయి, కానీ వేర్వేరు మార్గాల్లో. కాఫీ జీవక్రియను పెంచుతుంది, శారీరక పనితీరును మెరుగుపరుస్తుంది, డోపమైన్ విడుదలను పెంచి మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. టీ ఒత్తిడిని తగ్గిస్తుంది, మెదడు ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది, మానసిక ఓర్పును పెంచుతుంది. టీ వల్ల కలిగే ఒత్తిడి తగ్గింపు స్థిరమైన శక్తికి దోహదపడుతుంది. ఒటలవతీబితిబవఎవనిబి 5. ఏది మంచిది? ఇది మీ దినచర్య, శరీర తట్టుకునే సామర్థ్యంపై ఆధారపడి ఉంటుంది. తక్షణ శక్తి, బలమైన చురుకుదనం, ఉదయం మేల్కొలపడానికి లేదా మెరుగైన వ్యాయామ పనితీరు కోసం కాఫీని ఎంచుకోండి. స్థిరమైన ఏకాగ్రత, ప్రశాంతమైన శక్తి, తక్కువ ఆందోళన, రోజంతా మానసిక స్పష్టత కోసం టీని ఎంచుకోండి. కాఫీ తీవ్రంగా శక్తిని ఇస్తే, టీ స్థిరమైన శక్తిని అందిస్తుంది.

# వాస్తు దోషాలన్నీ పోయి సంపద, శాంతి కలగాలంటే ఇంట్లో ఇదొక్కటి ఉండాలి




వాస్తు ప్రకారం ఇంట్లోని ప్రతి దిశకు, ప్రతి భాగానికి ఒక ప్రత్యేకత ఉంటుంది. కుటుంబ సభ్యుల సంతోషం, ఆరోగ్యం, సంపద.. ఇలా అన్నీ వాస్తుపై ఆధారపడివుంటాయి. ఏ చిన్న తప్పు ఉన్నా జీవితాలు అల్లకల్లోలం అవుతాయి. అందుకే ప్రతి ఒక్కరు వాస్తు నిపుణుల సలహాలు, సూచనల ప్రకారమే ఇంటిని నిర్మించుకుంటారు. ప్రధానంగా ఇంట్లో ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానుడి విగ్రహం ఉంటే అత్యంత శుభప్రదం. ఎందుకంటే భూమిపై ఉన్న 84 లక్షల కోట్ల జీవరాశులకు శక్తిని, వెలుగును, ఆరోగ్యాన్ని, ఐశ్వర్యాన్ని ఇచ్చేది ఆయనే. అందుకే సూర్యుడి విగ్రహం ఇంట్లో ఉంటే వాస్తు దోషాలన్నీ తొలగిపోతాయని వాస్తు నిపుణులు తెలియజేస్తున్నారు. మరిన్ని కనుగొనండి సినిమా వార్తల సేవలు భారతీయ రాజకీయాలు తెలుగు వార్తాపత్రికలు చందా భారతీయ ప్రయాణం రాగితో చేసిన సూర్యుడి విగ్రహాన్ని ఉంచుకోవాలి. ఇది అత్యంత శుభప్రదంగా ఉంటుంది. శారీరకంగా, మానసికంగా మంచి ఆరోగ్యాన్ని కలిగిస్తుంది. ప్రతికూల శక్తిని పారద్రోలి, సానుకూల శక్తిని ఆహ్వానిస్తుంది. ఆర్థికంగా కలిసివచ్చేలా చేస్తుంది. జీవితంలో స్థిరత్వాన్ని కల్పిస్తుంది. వెండి సూర్యుడి వల్ల అధికారం కలుగుతుంది. విజయాలు సాధిస్తారు. పనులన్నీ సులువుగా పూర్తవుతాయి. ఉద్యోగంలో, వ్యాపారంలో పురోగతి ఉంటుంది. బంగారంతో చేసిన సూర్యుడు సంపదను తెస్తాడు. ధనాన్ని సమృద్ధిగా ఇస్తాడు. అప్పులన్నీ తీరిపోతాయి. ప్రశాంతమైన జీవితాన్ని అందిస్తుంది. కుటుంబంలో సుఖసంతోషాలను నింపుతుంది. చెక్కతో చేసిన సూర్యుడు సమాజంలో పేరు ప్రతిష్టలు కలిగిస్తాడు. పిల్లల చదువుల్లో అభివృద్ధి ఉంటుంది. మట్టితో లేదంటే రాతితో చేసిన సూర్యుడు శాంతినిస్తాడు. స్థిరత్వాన్నిస్తాడు. అనారోగ్య సమస్యలు తొలగిపోయి మంచి ఆరోగ్యం కలుగుతుంది. సూర్యుడి విగ్రహాన్ని ఇంట్లో ఉత్తర దిశలో పెట్టాలి. ఈ దిక్కులో పెడితే సంపద, సౌఖ్యం కలుగుతాయి. అర్ధరాత్రి 12.00 గంటల నుంచి తెల్లవారుజామున 3.00 గంటల మధ్యలో ప్రతిష్టకు మంచి సమయం.

# వాస్తు ప్రకారం రాత్రివేళ ఈ వస్తువులను ఓపెన్‌గా ఉంచకూడదు!

వాస్తు ప్రకారం ఇంట్లో రాత్రి సమయంలో నిద్రించే ముందు చాలామంది కొన్ని వస్తువులను నిర్లక్ష్యంగా వదిలేస్తుంటారు. బహిరంగంగా ఉంచుతుంటారు. దీనివల్ల ఇంట్లో పేదరికం ప్రవేశిస్తుంది. అందుకే రాత్రివేళ కొన్ని వస్తువులపై మూతలు ఉండాలి. మరికొన్ని వస్తువులు జాగ్రత్తగా ఉండే ప్రదేశంలో ఉండాలి. ఇలా చేయడంవల్ల వాస్తు ప్రకారం ఇంట్లోకి సానుకూల శక్తి ప్రవేశిస్తుంది. సంపదను పెంచుతుంది. వ్యతిరేక శక్తులను పారద్రోలుతుంది. ప్రతి ఒక్కరు వీటిని అనుసరించాలని వాస్తు నిపుణులు చెబుతున్నారు. రాత్రిపూట నిద్రించే ముందు నీళ్లు లీకవకుండా చూసుకోవాలి. పంపులన్నీ కట్టేసుకోవాలి. బకెట్ లో నీళ్లు ఉండకూడదు. నీళ్ల బకెట్ లో ఓపెన్ గా ఉంటే ఇల్లు ప్రశాంతంగా ఉండదు. ంషింక్ లో తిన్న ప్లేట్లు అలా వదిలేయకూడదు. దీనివల్ల ధన ప్రవాహం దెబ్బతింటుంది. ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. రాత్రివేళ ఆ పాత్రలన్నీ శుభ్రం చేయాలి. చెత్త కూడా రాత్రివేళ ఇంట్లో ఉండకూడదు. పాలు, బియ్యం, గోధుమలు ఓపెన్ గా రాత్రిపూట ఉండకూడదు. గింజలు, పాలు వంటివాటిపై మూత పెట్టాలి. ఇలా చేయకపోతే వ్యతిరేక శక్తి పెరుగుతుంది. చీపురు అంటే లక్ష్మీదేవికి చిహ్నం. చీపురును ఓపెన్ గా ఉంచొద్దు. ఇతరులకు కనిపించకుండా రాత్రిపూట పెట్టాలి. నేలపైనే పడుకోబెట్టాలికానీ నిలబెట్టకూడదు. నిలబెడితే ఆర్థిక సమస్యలు ఎదురవుతాయి. పర్సు, బీరువా తాళాలు, పర్సులాంటివి నిర్లక్ష్యంగా బయట పెడుతుంటారు. ఇలా చేస్తే ఆర్థిక కష్టాలు తప్పవు వీటిని చాలా జాగ్రత్తగా ఉండే స్థానంలో పెట్టాలి. సంపద పెరిగినా డబ్బు చేతిలో నిలవదు. ఇంట్లో సువాసన వెదజల్లే ధూపం వేయాలి. నిద్రించే ముందు ఇల్లు శుభ్రంగా ఉండాలి. దీనివల్ల ప్రశాంతంగా నిద్ర పడుతుంది. మనసు కూడా ప్రశాంతంగా ఉంటుంది. మంచి నిద్ర పడుతుంది.



# చలికి మీ చర్మం దారుణంగా తయారైందా.. అయితే ఇలా చెయ్యండి!

ప్రస్తుతం చలి తీవ్రత పెరిగింది. చలి తీవ్రత పెరిగిన నేపథ్యంలో ఉష్ణోగ్రత తగ్గడం వలన చల్లని మరియు పొడి గాలుల కారణంగా చర్మం పొడిబారిపోతుంది. కొంతమందికి చర్మం పగిలినట్టుగా మరింత అసౌకర్యాన్ని కలిగిస్తుంది. చలికాలం కారణంగా మనం సహజంగా నీళ్లు కూడా తక్కువ తాగుతాం అయితే ఇది చర్మ సమస్యలను పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు. చలికాలం చర్మ ఆరోగ్యం జాగ్రత్త చలికాలం తగినంత నీటిని తాగడం, చర్మాన్ని కాపాడుకోవడానికి మాయిశ్చరైజర్లు ఉపయోగించటం మంచిదని సిఫార్సు చేస్తున్నారు. అదనంగా చలి నుండి శరీరాన్ని కాపాడుకోవడానికి ఈ సీజన్ కి తగ్గట్టు బట్టలు కూడా వేసుకోవాలని చెబుతున్నారు.చలికాలం చల్లటి గాలులలో తేమ ఉండని కారణంగా ఇది మన చర్మం యొక్క సహజ నూనెను కోల్పోయేలా చేస్తుంది అంతేకాదు దురదలకు అసౌకర్యానికి దారితీస్తుంది. చలికాలం ఇలా చేస్తున్నారా? అయితే చలికాలం చర్మాన్ని కాపాడుకోవాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని డెర్మటాలజిస్ట్ లు సూచిస్తున్నారు. ముఖ్యంగా చలికాలం సలసల మసలే నీటితో స్నానం చేయడం మంచిది కాదని అలవాటు ఉంటే మార్చుకోవాలని చెపుతున్నారు గోరువెచ్చని నీళ్లతో స్నానం చేస్తే మంచిదని సూచిస్తున్నారు.చలి తట్టుకోలేక ఇంట్లో హీటర్స్ పెట్టుకొని కూర్చునే వాళ్ళు చర్మం మరింత పొడిదనాన్ని చూడాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. చర్మ ఆరోగ్యం కోసం వైద్యుల సలహాలు గాలిలో తేమను పెంచే హ్యూమిడిఫైయర్‌లను ఉపయోగించాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఇది చర్మ హైడ్రేషన్‌ను నిర్వహించడంలో దోహదం చేస్తుంది అంటున్నారు. చలికాలంలో పెదవులు



పగలకుండా లిప్ బామ్‌లను క్రమం తప్పకుండా ఉపయోగించడం కూడా మంచిదని సూచిస్తున్నారు. ఎగ్జిమా, సోరియాసిస్ వంటి చర్మ సమస్యలతో ఇబ్బంది పడేవారు డెర్మటాలజిస్ట్ ను సంప్రదించటం మంచిదని సూచిస్తున్నారు. అంతేకాదు మెరుగైన హైడ్రేషన్ కోసం వైద్యులు సిఫార్సు చేసే క్రీములను ఉపయోగించాలని సూచిస్తున్నారు.చర్మ ఆరోగ్యానికి వీటితో మద్దతు ఇక ఈ చలికాలంలో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ సమృద్ధిగా ఉన్న సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం చర్మ ఆరోగ్యానికి మద్దతునిస్తుందని చెబుతున్నారు. చేపలు, వాల్నట్స్, ఫ్లాక్స్ సీడ్స్ వంటి వాటిని ఆహారంలో భాగంగా చేసుకోవాలని ప్రతిరోజు తగినంత నీటిని తాగాలని సలహా ఇస్తున్నారు.




# అఖండ బ్రేక్ ఈవెన్ నెంబర్.. నిర్మాతలు ఏమన్నారంటే?

నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న 'అఖండ 2: తాండవం' పై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. డిసెంబర్ 5న ఈ సినిమా రిలీజ్ కానుండటంతో ఇండస్ట్రీలో ఒకటే చర్చ నడుస్తోంది. అయితే, సినిమా కంటెంట్ కంటే ఎక్కువగా ఈ మధ్య సోషల్ మీడియాలో కలెక్షన్స్, ప్రీ రిలీజ్ బిజినెస్ నంబర్ల గోల ఎక్కువైపోయింది. ఈ సినిమా బ్రేక్ ఈవెన్ అవ్వాలంటే 200 కోట్లు రావాలి, 250 కోట్లు రావాలి అంటూ ఎవరికి నచ్చిన ఫిగర్స్ వాళ్లు ట్విట్టర్‌లో రాసేస్తున్నారు. దీనిపై లేటెస్ట్ గా ఒక ఇంటర్వ్యూలో నిర్మాత రామ్ ఆచంట చాలా ఘాటుగా స్పందించారు. నిర్మాతలు రామ్ ఆచంట, గోపీ ఆచంట మాట్లాడుతూ సోషల్ మీడియాలో జరుగుతున్న ఈ నంబర్ల ప్రచారంపై అసహనం వ్యక్తం చేశారు. బయట వినిపిస్తున్న లెక్కలన్నీ పూర్తిగా అవాస్తవమని తేల్చి చెప్పారు. సోషల్ మీడియాలో, ముఖ్యంగా ట్విట్టర్‌లో ఉండే చాలామందికి సినిమా బిజినెస్ గురించి కనీస అవగాహన ఉండదని ఆయన అన్నారు. ఎవరో ఏదో చెప్పిన దాన్ని పట్టుకుని, దాన్ని వైరల్ చేయడం తప్ప అందులో నిజం ఉండదని స్పష్టం చేశారు.రామ్ ఆచంట మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో బాక్సాఫీస్ లెక్కలు రాసేవారికి అసలు గ్రాస్ అంటే ఏంటి? నెట్ అంటే ఏంటి? షేర్ అంటే ఏంటి? అనే బేసిక్ విషయాలు కూడా తెలియవని అన్నారు. ఈ మూడింటి మధ్య చాలా తేడా ఉంటుందని, కానీ సోషల్ మీడియా ట్రాకర్లు మాత్రం అవేమీ పట్టించుకోకుండా తమకు నచ్చిన నంబర్లు వేసేసుకుంటారని అన్నారు. "మా హీరో సినిమా ఇంత చేసింది, మా హీరో సినిమా అంత కలెక్ట్ చేసింది" అని రాసుకుని వాళ్లకు వాళ్లే ఆనందపడుతుంటారు తప్ప, గ్రౌండ్ లెవల్‌లో జరిగే బిజినెస్ వేరు అని ఆయన క్లారిటీ ఇచ్చారు.సినిమా బిజినెస్ ఎలా జరుగుతుందో కూడా ఆయన వివరించారు. నిర్మాతలుగా తాము



సినిమాను డిస్ట్రిబ్యూటర్లకు అమ్ముతామని, ఆ తర్వాత డిస్ట్రిబ్యూటర్లు ఎగ్జిబిటర్లకు (థియేటర్ ఓనర్స్) ఇస్తారని చెప్పారు. ఈ క్రమంలో డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల మధ్య అడ్వాన్సులు, ఎంజీలు హైర్ పద్ధతుల్లో లావాదేవీలు జరుగుతాయని అన్నారు. ఇవన్నీ వాళ్ల అంతర్గత విషయాలని, ఈ లెక్కలు బయటవాళ్లకు తెలిసే అవకాశమే లేదని స్పష్టం చేశారు. చాలా తక్కువ మందికి మాత్రమే అసలు నిజాలు తెలుస్తాయని అన్నారు. ! సోషల్ మీడియాలో వచ్చే ఈ భారీ నంబర్ల వల్ల నిర్మాతలుగా మీపై ఏమైనా ఒత్తిడి పడుతుందా? అని యాంకర్ అడిగిన ప్రశ్నకు ఆయన చాలా కూల్‌గా సమాధానం ఇచ్చారు. ఆ నంబర్స్ అన్నీ తప్పు అని తమకు తెలుసు కాబట్టి, తమకు ఎలాంటి ప్రెజర్ లేదని అన్నారు. అనవసరంగా హైప్ క్రియేట్ చేసి, లేనిపోని అంచనాలు పెంచడం వల్ల.. ఆ అంకెలు రాసేవాళ్లే టెన్షన్ పడాలి తప్ప, నిర్మాతలు కాదని చెప్పారు. తాము ఒక రేటు అనుకుంటామని, దానికి తగ్గట్టుగా బిజినెస్ చేసుకుంటామని, బయట జరిగే ప్రచారంతో తమకు సంబంధం లేదని తేల్చి చెప్పారు.

# 'స్ట్రేంజర్ థింగ్స్ యానిమేషన్ సిరీస్'కి ముహూర్తం ఫిక్స్.. ఎప్పుడంటే?



స్ట్రేంజర్ థింగ్స్.. ఈ వెబ్ సిరీస్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది అభిమానులను ఉర్రూతలూగించించిన మెగా హిట్ వెబ్ సిరీస్ స్ట్రేంజర్ థింగ్స్ ఈ ఏడాదితో చివరి సీజన్ కూడా పూర్తి చేసుకోబోతోంది. ముఖ్యంగా ఐదు సీజన్లను పూర్తి చేసుకోబోతున్నట్లు నిర్వాహకులు స్పష్టం చేశారు. దాదాపు మూడేళ్ల తర్వాత ఈ సిరీస్ నుంచి ఫైనల్ సీజన్ రావడంతో అభిమానులు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే ఈ సీజన్ 5ను మూడు భాగాలుగా నెట్ ఫ్లిక్స్ ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతోంది. నవంబర్ 27 నుండి మొదటి వ్యాల్యూమ్ లో భాగంగా.. 4 ఎపిసోడ్లతో స్ట్రీమింగ్ అవుతుండగా.. వాల్యూమ్ 2 తర్వాత మూడు ఎపిసోడ్లతో క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 26న స్ట్రీమింగ్ కాబోతోంది. ఇక ఈ సిరీస్ గ్రాండ్ ఫినాలే 8వ ఎపిసోడ్ న్యూ ఇయర్ సందర్భంగా జనవరి 1న రిలీజ్ కాబోతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా తెలుగు, తమిళ్, హిందీ భాషలతో సహా 25 కు పైగా భాషల్లో డబ్బింగ్ అయ్యి అందుబాటులో ఉన్న ఈ సిరీస్ కోసం ప్రపంచవ్యాప్త అభిమానులు చాలా ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. చివరి సీజన్ విషయానికి వస్తే హాకిన్స్ పట్టణంలోని చిన్నారుల బృందం గత సీజన్లో వెక్నా సృష్టించిన భయానక వాతావరణాన్ని ఎదుర్కోవడానికి సిద్ధమవుతారు. సస్పెన్స్, సైన్స్ ఫిక్షన్ తోపాటు ఎమోషన్స్ తో నిండిన ఈ ఫైనల్ సీజన్ చాలా అద్భుతంగా ఉంటుందని ఇప్పటికే నెట్ ఫ్లిక్స్ కూడా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ సీజన్ పూర్తవుతోందని తెలిసి అభిమానులు ఒకింత నిరాశ వ్యక్తం చేయగా.. ఇప్పుడు నెట్ ఫ్లిక్స్ వారికి మరో శుభవార్తను అందించింది. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం స్ట్రేంజర్ థింగ్స్ యానిమేటెడ్ సిరీస్ ని వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు అధికారికంగా ప్రకటించింది నెట్ ఫ్లిక్స్. "స్ట్రేంజర్ థింగ్స్ టేల్స్ ఫ్రమ్ 85" పేరుతో ఈ యానిమేషన్ సిరీస్ ను వచ్చే ఏడాది 2026 లో నెట్ ఫ్లిక్స్ లో విడుదల చేయనున్నారు. 1985లో హాకిన్స్ లో ఏం జరిగింది? 80ల నాటి యానిమేషన్ శైలిని కలిగి ఉన్న ఈ సిరీస్ లోని అసలు పాత్రలు కొత్త రాక్షసులతో ఎలా పోరాడగలిగారు? అనే విషయాన్ని ఇందులో చూపించబోతున్నారు. ముఖ్యంగా స్ట్రేంజర్ థింగ్స్ సీజన్ 2 అలాగే సీజన్ 3 మధ్య ఏం జరిగింది? అనే కథను ఈ సిరీస్ లో చూపించబోతున్నారు. ఇక స్ట్రేంజర్ థింగ్స్ యానిమేషన్ సిరీస్ కి ఫ్లయింగ్ బార్క్ అనే సంస్థ ప్రొడక్షన్ విభాగంలో సహకారం అందిస్తోంది. ఎప్పటికప్పుడు సరికొత్త కథాంశంతో ఏకంగా ఐదు సీజన్లతో ప్రేక్షకులను అలరించిన ఈ స్ట్రేంజర్ థింగ్స్.. ఇప్పుడు సరికొత్తగా యానిమేషన్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మరి ఈ యానిమేషన్ సిరీస్ ఆడియన్స్ కు ఎలాంటి వినోదాన్ని అందిస్తుందో చూడాలి.

# మహేష్ ఫ్యాన్స్ ముందు మరో రుద్ర

మహేష్ బాబు 'బిజినెస్ మ్యాన్' రీ రిలీజ్ సందడి థియేటర్లలో ఓ రేంజ్ లో నడిచింది. అయితే సినిమా మొదలయ్యే ముందు ప్రదర్శించిన ఒక స్పెషల్ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. మహేష్ బాబు కెరీర్ షోరీల్ గా ప్లే అయిన ఈ వీడియో చివర్లో కనిపించిన ఒక దృశ్యం చూసి ఫ్యాన్స్ ఆశ్చర్యపోయారు. తెరపై మహేష్ బాబు సాక్షాత్తు పరమశివుడి గెటప్ లో కనిపించడమే ఇందుకు కారణం. అయితే ఇది నిజంగా రాబోయే సినిమాలోనిదా? లేక ఫ్యాన్స్ కోసం చేసిన గ్రాఫిక్స్ మ్యాజిక్కా? అనే దానిపై జోరుగా చర్చ మొదలైంది. ఆ వీడియోలో మొదట నందిపై స్వారీ చేస్తున్న శివుడిని చూపించారు. మరుక్షణమే ఆ శివుడి స్థానంలోకి మహేష్ బాబు ఎంట్రీ ఇచ్చారు. చేతిలో త్రిశూలం పట్టుకుని, నుదుటన విభూది ధరించి నందిపై వస్తున్న ఆ విజువల్ చూడగానే అది మొత్తం కూడా 'వారణాసి' సినిమా క్లిప్ ఏమో అని అందరూ భావించారు. ఆ గ్రాఫిక్స్ బ్లెండింగ్ అంత పర్ఫెక్ట్ గా ఉండటంతో, కొంత సేపటి వరకు ఇది సినిమాలోనిదే అని ఫ్యాన్స్ ఫిక్స్ అయిపోయారు. ఇది సినిమాలోని సీన్ అని మేకర్స్ ఎక్కడా అధికారికంగా చెప్పలేదు. కేవలం షోరీల్ కోసం క్రియేట్ చేసిన గ్రాఫిక్స్ వీడియో. 'వారణాసి' టైటిల్ గ్లింప్స్ లోని షాట్స్ ను, శివుడి ఇమేజ్ తో మార్ఫింగ్ చేసి ఇలా డిజైన్ చేశారని అర్థమవుతుంది. కాబట్టి ఇది అఫీషియల్ లుక్ కాదని చెప్పవచ్చు. ఇక వారణాసి సినిమాలో మహేష్ బాబు శ్రీరాముడి గెటప్ లో కనిపించనున్నట్లు ఇదివరకే క్లారిటీ ఇచ్చారు. రాజమౌళి స్వయంగా ఆ స్కెచ్ ను తన వాల్ పేపర్ గా పెట్టుకున్నట్లు చెప్పారు. ఇక రుద్ర పాత్రలో కనిపిస్తారని నందిపై వెళ్లిన షాట్ ను కూడా టీజర్ లో హైలెట్ చేశారు. ఇప్పుడు సడెన్ గా ఇలా శివుడి రూపంలో కనిపించడంతో మరో రుద్రుడు కనిపించాడు అంటూ సోషల్



మీడియాలో గట్టిగానే హడావుడి చేస్తున్నారు. ఇది కేవలం షోరీల్ కోసం చేసినా, మహేష్ ను ఆ గెటప్ లో చూడటం ఫ్యాన్స్ కు ఒక కొత్త కిక్ ఇచ్చింది. రాజమౌళి సినిమా అంటే సర్ప్రైజ్ లు కామన్. కానీ అది సినిమాలోనిదా కాదా అనే క్లారిటీ రాకుండానే సంబరపడటం తొందరపాటే అవుతుంది.



# అత్యధిక రన్ టైమ్ కలిగిన చిత్రాలివే.. ఫలితం తెలిస్తే షాక్..

సాధారణంగా ఏ సినిమా అయినా సరే 2 గంటలు లేదా రెండున్నర గంటలకు మించి నిడివి ఉంది అంటే ప్రేక్షకుడు అంతసేపు థియేటర్లో కూర్చుంటారా అనే అనుమానాలు కలుగుతాయి. ముఖ్యంగా కంటెంట్ బాగుంటే మూడు గంటల వరకు అయినా ప్రేక్షకుడిని కూర్చోబెట్టగలం. ఒకవేళ అంతకుమించి నిడివి అంటే.. అంత కథ ప్రేక్షకులను మెప్పిస్తుందా? అసలు అంత సేపు థియేటర్లో ప్రేక్షకుడి కూర్చోగలుగుతాడా ? అనే సందేహం కూడా కలుగుతుంది. అయితే ఇక్కడ మాత్రం కొన్ని చిత్రాల గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఇవి 2 గంటలు కాదు..3 గంటలు కాదు ఏకంగా 5 గంటలకు పైగా నిడివి ఉన్న కొన్ని చిత్రాలు ప్రేక్షకులను ముందుకు వచ్చి అందరిని ఆశ్చర్యపరిచాయి. సాధారణంగా ప్రతి చిత్ర నిర్మాతకు మూడు గంటలలోపే ప్రేక్షకుడికి వినోదం అందించడం అలవాటుగా మారిపోయింది. కానీ ప్రస్తుత పరిస్థితులు మారిపోయి కంటెంట్ అనుకున్నంత స్థాయిలో లేకపోతే జనాలు కూడా సినిమా చూడడంలో అలసిపోతారు. కానీ ప్రేక్షకులను పెద్ద తెరపై నిమగ్నం చేయగలిగిన కొన్ని శీర్షికలు కూడా ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. దీనికి కారణం మంచి స్క్రీన్ ప్లే, సంగీతం, రియల్ కంటెంట్ పై దృష్టి మరల్చని కొన్ని కారణాలు సినిమా నిడివి ఎక్కువైనా ప్రేక్షకుడు ఎంజాయ్ చేసేలా తీర్చిదిద్దారు. మరి ఆ చిత్రాలేంటి? వాటి నిడివి ఎంత? వాటి ఫలితం ఏంటి? అనే విషయాలు కూడా అందరిని ఆశ్చర్యపరుస్తున్నాయి. పైగా ఈ చిత్రాలు అత్యధిక నిడివి ఉన్న చిత్రాలుగా రికార్డు సృష్టించాయి.ఆ చిత్రాల విషయానికి వస్తే.. 1. మహాత్మా: (గాంధీ జీవిత చరిత్ర : 1869 - 1948) భారతదేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన వారిలో మహాత్మా గాంధీ పేరు ప్రథమంగా వినిపిస్తుంది. ముఖ్యంగా ఈయన జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన మహాత్మ డాక్యుమెంటరీ ఫిలిం ఆయన గురించి తెలియని ఎన్నో విషయాలను తెలియజేస్తుంది. ముఖ్యంగా ఆయన గురించి తెలియని ప్రతి అంశంపై కూడా ఈ డాక్యుమెంటరీ దృష్టిసారించింది. ముఖ్యంగా ఐదు గంటలకు పైగా నిడివి తో వచ్చిన ఈ సినిమా మంచి విజయం అందుకుంది. ప్రముఖ దర్శకుడు విఠల్ భాయ్ ఝవేరి ఈ డాక్యుమెంటరీకి దర్శకత్వం వహించారు.. 330 నిమిషాల నిడివితో వచ్చిన ఈ డాక్యుమెంటరీ ఫిలిం మహాత్మా గాంధీ కి సంబంధించిన ప్రతి విషయాన్ని తెలియజేస్తుంది. 2. గ్యాంగ్స్ ఆఫ్ వాస్సేపూర్: నేరం, హింస కాన్సెప్ట్ తో.. ధన్బాద్ బొగ్గు మాఫియాపై ప్రత్యేక ప్రాధాన్యతతో పాటూ మూడు కుటుంబాల మధ్య శత్రుత్వంపై తెరకెక్కిన చిత్రం ఇది. అనురాగ్ కశ్యప్ రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. సుమారుగా 319 నిమిషాల నిడివి గల ఒకే చిత్రంగా రూపొందించిన ఈ సినిమాను 2 వేరువేరు భాగాలుగా విభజించి రెండు నెలల వ్యవధిలోనే విడుదల చేసి మంచి విజయాన్ని అందుకున్నారు. 3. లగాన్: అశుతోష్ గోవారికర్ తెరకెక్కించిన ఈ చిత్రం ప్రేక్షకుల మన్ననలు సొంతం చేసుకుంది. భారతదేశంలో బ్రిటిష్ పాలనపై.. ప్రధాన దృష్టితో ఒక కొత్త కథను రాశారు. ముఖ్యంగా కరువు, భూమి పన్నులను




సకాలంలో చెల్లించలేక ఇబ్బంది పడుతున్న ఒక గ్రామంలోని రైతులు.. పన్నుల నుండి ఉపశమనం పొందడానికి బ్రిటిష్ ఇండియన్ ఆర్మీ అధికారి నుండి క్రికెట్ మ్యాచ్ సవాల్ ను స్వీకరిస్తారు. అలా ఆద్యంతం ఆకట్టుకునే అంశాలతో తెరకెక్కిన ఈ కథాంశం ప్రేక్షకులను మెప్పించింది. 298 నిమిషాలు 5.ఒూఅ: కార్గిల్ - 255 నిమిషాలు 6. మేరా నామ్ జోకర్ - 248 నిమిషాలు 7. సంఘం - హై కోన్ - 206 నిమిషాలు 12. మొహబ్బతీన్ - 216 నిమిషాలు 13. పుష్ప 2 - 200 నిమిషాలు 14. కుచ్ కుచ్ హోతా హై - 177 నిమిషాలు 15. కభీ ఖుషీ కభీ ఘమ్ - 180 నిమిషాలు 16. కభీ అల్విదా నా కెహనా - 192 నిమిషాలు 17. కల్ హో నా హో - 187 నిమిషాలు 18. బాహుబలి ది ఎపిక్ - 225 నిమిషాలు వీటితోపాటు మరికొన్ని చిత్రాలు కూడా ఎక్కువ రన్ టైం తో వచ్చి ప్రేక్షకులకు మంచి వినోదాన్ని పంచి సరికొత్త రికార్డులు సృష్టించాయి.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**